ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, నవంబర్ 7, 2025 | సంపుటి - 22 | సంచిక 46 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




# జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిదే

## గెలిచి చేసేదేమీ లేదన్నది ప్రజలకూ తెలుసు

## గెలవడం కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకే అవసరం

## ఓడినా గెలిచినా బిజెపికి వచ్చే నష్టం లేదు

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం హోరాహోరీ పోరు సాగుతోంది. అతిరథ మహారథులంతా ప్రచారంలో దిగారు. కాంగ్రెస్ తరపున సిఎం రేవంత్, మంత్రులు గల్లీగల్లీ ప్రచారం చేస్తున్నారు. కార్నర్ మీటింగ్‌ల్తో సవాళ్లు విసురుతున్నారు. బిఆర్ఎస్ తరపున కెటిఆర్ ముందు వరసలో ఉన్నారు. అనేకమంది బిఆర్ఎస్ నేతలు ఉన్నా ఆయనే ముందుండి నడుపుతున్నారు. ఇక బిజెపి నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపిలు తదితరులు ప్రచారంలో పాల్గొంటున్నారు.**

2

**హైదరాబాద్,నవంబర్6(నినాదం):**

ఎవరికి వారు విమర్శలు, ప్రతి విమర్శలతో ఈ ఉప ఎన్నిక వేడెక్కింది. గెలిస్తే కాంగ్రెస్‌కు పరువు ఉంటుంది. తమ పథకాలకు ప్రజలు ఆమోదిస్తున్నారని, పాలనను మెచ్చుకుంటున్నారని చెప్పుకోవచ్చు. బిఆర్ఎస్ గెలిస్తే ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసే అవకాశం మరింత పెరుగుతుంది. ఎంతమంది వచ్చినా ప్రజలు తమ వెన్నంటే ఉన్నారని చెప్పుకోవచ్చు. ఇక బిజెపి గెలిస్తే నరేంద్రమోడీ ఛరిష్మా అని ప్రచారం చేసుకుంటారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై



# అబద్దాలు చెప్పడంలో బిఆర్ఎస్, బిజేపీ పోటీ

- అప్పుడు సాధ్యం కానిది ఇప్పుడు అవుతుందా?
- బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు సన్నబియ్యం ఇవ్వడం లేదు
- మంత్రి పొంగులేటి సమక్షంలో భారీ చేరికలు

**హైదరాబాద్,నవంబర్6(నినాదం):**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు తధ్యమని తెలిసి బిఆర్ఎస్, బిజేపీలు లేనిపోని అబద్దాలతో ప్రజలను మభ్యపెడుతున్నాయని రాష్ట్ర రెవెన్యూ ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, రెహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రెహ్మత్‌నగర్ డివిజన్‌లో వివిధ పార్టీలకు చెందిన వందలాది మంది నాయకులు గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో



# 38వరోజుకు చేరుకున్న అమెరికా షట్‌డౌన్

- సంక్షోభంలో లక్షలాది అమెరికలన్ జీవితాలు
- 40 విమానాశ్రయాల్లో 10 శాతం విమానాల రద్దు

**వాషింగ్టన్, నినాదం:**

అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేటితో 38వ రోజుకు చేరుకుంది. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగుతున్న షట్‌డౌన్‌గా ఇది చరిత్ర సృష్టించింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఈ షట్‌డౌన్ దేశంలోని పలు విమానాశ్రయాలపై తీవ్ర ప్రభావం పడిన విషయం తెలిసిందే.

6



# ఏమైంది.. ఎలా జరిగింది

- సుడిగాలి బీభత్సంపై కలెక్టర్ ఆరా
- బాధిత రైతాంగాన్ని ఆదుకుంటాం
- నివేదికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం
- ఘటనా ప్రాంతంలో ప్రత్యక్ష సాక్షులతో మాటామంతి

*జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మహదేవపూర్ నవంబర్ 6,(నినాదం):*

6






# అఫ్గాన్‌తో చర్చలకు ముందే పాక్ బెదిరింపులు

- చర్చలు ఫలించకుంటే యుద్ధం తప్పదన్న ఖవాజా ఆసిఫ్

**ఇస్లామాబాద్, నినాదం:**

ఉద్రిక్తతలను పరిష్కరించుకునేందుకు గురువారం పాకిస్థాన్` అఫ్గానిస్థాన్ దేశాల మధ్య కీలకమైన శాంతి చర్చలు ప్రారంభం కానున్ననేపథ్యంలో చర్చల ప్రారంభానికి ముందే పాకిస్థాన్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. నేటి చర్చలు ఫలించకపోతే తాలిబన్ల తో యుద్ధానికి వెళ్లాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. శాంతిచర్చలు విఫలమైతే ఇరుదేశాల మధ్య పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతాయన్నారు.

6

# డాక్యుమెంట్ రైటర్.. డిప్లమాటిక్ చీటింగ్

- సాక్షి సంతకం కోసం పిలిచి ఆస్తి మార్చుకున్నరు
- ప్లానర్ నుండి రిజిస్ట్రార్ వరకు..
- అక్రమంలో అంతా భాగస్వాములేనట..!
- రూ 25 లక్షల సొల్లర్ల జాగానే కాజేసిన పక్కింటోళ్లు
- రామగుండం రిజిస్ట్రేషన్ శాఖలో గోల్ మాల్

**గోదావరిఖని,నవంబర్ 06 (నినాదం):**

ఓవ్యక్తి ఆస్తి తనకే సంబంధం లేకుంటా మరొకరిపైకి మారుతుందా,ఇరుపక్షాలతో మాట్లాడి నిర్ధారించుకోకుండా సబ్ రిజిస్ట్రారు ఏ డాక్యుమెంటుపైనైనా సంతకం చేయగలడా,ఈ మొత్తం బాగోతాన్ని కేవలం ఓ డాక్యుమెంటు రైటర్ నడుపగలడా అంటే పెద్దపల్లి జిల్లా రామగుండం ప్రాంతం అవుననే సమాధానమిస్తోంది. వాళ్లూ వీళ్లూ కాదు ఏకంగా దేశ భద్రతను కాపాడే జవాను ప్రాపర్టీనే గోదావరిఖనిలో ఓ దంపతులు పక్కా ప్లాన్ తో తమపైకి మార్చుకున్నరు. ఓ మీడియేటర్ ఉపాయంతో డాక్యుమెంట్ రైటర్ డైరెక్షన్ లో సుమారు రూ 20 లక్షల ఆస్తిని ఓనర్లకే ఖబర్ లేకుండా రిజిస్ట్రేషన్ చేసుకున్నరు.వెరసీ సదరు డాక్యుమెంటు వాడుకుని ఓ ఫైనాన్స్ సంస్థనుండి రూ 5 లక్షలు రుణం కూడా తీసుకున్నరు. టైం బాగోలేక బాగోతం బయటపడి ప్రస్తుతం ఈ తంతు మూడు రోజుల క్రితం ఓ పోలీసు స్టేషన్ కు చేరింది. కాగా ఈ మొత్తం ఎపిసోడ్



లో దోశులకు సహకరించిన ఆ ప్లానర్ ఎవరు,ఆ డాక్యుమెంట్ రైటర్ ను కలిపించిన మీడియేటర్ ఎవరు వీరిలో ఎవరి పాత్ర ఎంత, రిజిస్ట్రేషన్ చేసుకున్న స్థలమెంత

**మొదలగు పూర్తి వివరాలు 'నినాదం' తర్వాతి సంచికలో....**

# విద్యార్థుల కలలను సాకారం చేస్తున్న తెలంగాణ ఫైబర్

## ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**హైదరాబాద్,నవంబర్6(నినాదం):**

2

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పర్చిన తెలంగాణ ఫైబర్ విద్యార్థుల కలలను సాకారం చేస్తున్నదని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఇండియా టుడే గురువారం నాడు నిర్వహించిన లైవ్ కార్యక్రమంలో ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హైదరాబాద్ నుంచి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ 'నా సొంత నియోజకవర్గం మంథనిలోని అడవి శ్రీరాంపూర్ అనే మారుమూల గ్రామంలో ఒక చురుకైన విద్యార్థిని తన తొమ్మిదో తరగతి సిలబస్ ను పూర్తి చేసి పదో తరగతికి





# నాకే ఈ పరిస్థితి ఎదురయితే.. సామాన్యుల గతేం కాను


## మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా సీన్‌బామ్

**న్యూఢిల్లీ, నినాదం:**

మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా సీన్‌బామ్ నడిరోడ్డుపై లైంగిక వేధింపులకు గురైన విషయం తెలిసిందే. మిచొకాన్‌లో ప్రజలతో మాట్లాడుతుండగా.. వెనుక నుంచి వచ్చిన ఓ వ్యక్తి బహిరంగంగా తాకుతూ ఆమెను ముద్దు పెట్టుకోవడానికి ప్రయత్నించాడు. దేశ అధ్యక్షురాలు నడిరోడ్డుపై లైంగిక వేధింపులు ఎదుర్కోవడం కలకలం సృష్టించింది.

2

# సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన



- సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా సమర్థంగా సేవలు
- డిజి లాకర్ ద్వారా వైద్య తదితర సేవల వివరాలు
- డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా వివరాలు పొందుపర్చాలి
- శాఖలవారీగా లక్ష్యాలు, సాధించిన అభివృద్ధిపై దృష్టి
- డేటా డ్రివెన్ గవర్నెన్స్ పాలనలో టెక్నాలజీ పై సీఎం చంద్రబాబు సమీక్ష

5

# జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా సాగాలి

- చిన్న ఏమరుపాటు కూడా పనికి రాదు
- ఈ మూడు రోజులు అత్యంత జాగ్రత్తగా ఉండాలి
- ప్రతి ఓటరును కలిసి మన వాయిస్ వినిపించాలి
- బిఆర్ఎస్ దుష్ప్రచారాలను గట్టిగా తిప్పికొట్టాలి
- మంత్రులు, పార్టీ నేతలకు సిఎం దిశానిర్దేశం

2



**హైదరాబాద్, నినాదం:**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి నాయకులకు సూచించారు. ఇక్కడ ఖచ్చితంగా గెలవబోతున్నామని, అందువల్ల మెర్జీ కోసం కృషి చేయాలన్నారు. అలాగే ఓటింగ్ శాతం పెరిగేలా ప్రతి ఒక్కరూ బూత్‌కు వచ్చి ఓటేసేలా చూసుకోవాలన్నారు. జూబ్లీహిల్స్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, అందుబాటులో ఉన్న మంత్రులు పాల్గొన్నారు.


# డిస్పీలకు శిక్షణ

## ప్రారంభించిన డిజిపి శివధర్ రెడ్డి

**గ్రూప్ 1లో ఎంపికైన 115 మంది డీఎస్పీలకు ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభమైంది. గురువారం ఉదయం డీజీపీ శివధర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.**

# ప్రైవేట్ వైద్యానికి.. పర్సంటేజీల రోగం

**ఆర్ఎంపిలకు 60 శాతమట !**
**టెస్టుల పేరుతో గుంజుడు**
**రోగుల జేబులకు చిల్లులు**
**బోర్డుపై ఓ రేటు..**
**వసూళ్లలో మరో రేటు**
**ఆసుపత్రులపై కొరవడిన నిఘా**
**పట్టించుకోని జిల్లా వైద్యా రోగ్యశాఖ**




**జిల్లా కేంద్రంలో ప్రైవేట్ హాస్పిటల్స్‌పై నిఘా కొరవడింది. కొన్ని యాజమాన్యాలు ధనార్జనే లక్ష్యంగా డబ్బులు దండుకుంటున్నారు. కొన్ని ప్రైవేట్ హాస్పిటల్ లు సైతం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆర్.ఎం.పి లతో బహిరంగ రహస్యంగా ఒప్పందం చేసుకొని వారికి 60 శాతం కమీషన్లు ముట్ట చెబుతున్నారు.ఇలా ఉండగా ఆస్పత్రిలో ఉన్న ల్యాబ్ లలో టెస్టుల పేరుతో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ రోగుల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నారు.ఈ విషయంలో పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా కేంద్రంలో ఇంత తథంగం నడుస్తున్నా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిఘా పెట్టకపోవడం గమనార్హం.**

**ఖమ్మం, అక్టోబర్ 26 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలోని వైద్య రంగం లో భాగ్యనగరం తరువాత ఖమ్మం జిల్లా లోనే అత్యధిక ప్రైవేట్ ఆస్పత్రులు ఉన్నాయి. జిల్లాలో ట్రైబల్ ఏరియా ఎక్కువగా ఉండటంతో పేద మధ్యతరగతి ఆదివాసీలను లక్ష్యంగా చేసుకొని ఆర్ ఎంపీల ద్వారా ప్రైవేట్ ఆస్పత్రులు తమ వ్యాపారాన్ని మూడు పువ్వుల ఆరుకాయలుగా కొనసాగిస్తున్నారు. కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు రోగులను ఆకర్షించేందుకు మండలం, గ్రామాలలో పెద్ద పెద్ద బోర్డులు ఏర్పాటు చేసి తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటున్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో పిఆర్వోల ద్వారా గ్రామాలలో ఉన్న ఆర్ఎంపీలకు అధిక మొత్తంలో పర్సంటేజీలు అందిస్తూ పేద ప్రజల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నారు. అదేవిధంగా ఆస్పత్రుల ల్యాబ్లో వివిధ పరీక్షల పేరిట వేలాది రూపాయలు దండుకుంటున్నారు. ఒక ఆసుపత్రికి ఆర్ఎంపీ ద్వారా బాధితులు వస్తే బిల్లు వేసి దాంట్లో నుండి 60 శాతం ఆర్ఎంపీలకు ఇవ్వడం, టెస్టుల్లో కూడా పర్సంటేజీలు ఇవ్వడం గమనార్హం. ఒక ఆస్పత్రి 40,మరో ఆసుపత్రి 50 శాతం కమిషన్లు ఇవ్వడంతో ఎవరు ఎక్కువ పర్సంటేజ్ కమిషన్ ఇస్తారో వారి ఆసుపత్రులకే బాధితులను పంపడం విశేషం. ఇంత దందా నడుస్తున్నా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం పలు అనుమానాలకు తావిస్తోంది.

ఇటీవల జమీబండ రోడ్లో ఉన్న ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఒక బాధితురాలు తలనొప్పి సమస్యతో రాగా వారికి ఎం.ఆర్.ఐ బ్రెయిన్ స్కానింగ్, ఏంజియో తో పాటు ఇతర టెస్టులు నిర్వహించి వారి వద్ద నుండి రూ. 14000 ముక్కు పిండి మరీ వసూలు చేశారు. అసలు ఎంఆర్ఐ స్కానింగ్ 4500 నుండి 5000/- ఉంటుందని బ్రెయిన్ స్కానింగ్ విత్ ఎన్జీవో రూ. 6500 ఉంటుందని, ఆసుపత్రికి టెస్టుల వచ్చిన కొంతమంది బాదితులు నినాదం దృష్టికి తీసుకొచ్చారు. ఇలా ఉండగా కొన్ని ప్రైవేట్ హాస్పిటల్ లో ఆర్.ఎం.పిల ద్వారా వచ్చిన బాధితులను భయభ్రాంతులకు గురి చేసి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. కొంత మంది డాక్టర్లు సొంతంగా ఆస్పత్రి నిర్మించి ఆర్ఎంపి వ్యవస్థను దగ్గరకు రానికుండా మెరుగైన వైద్యం అందిస్తున్నప్పటికి కొన్ని మల్టీ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ పేరుతో ఆసుపత్రిలో నిర్మించి ఆర్ఎంపీల సహాయ సహకారాలతో మీకింత మాకింత అని ధరలు నిర్ణయించి ప్రజలను జలగలలాగా పట్టిపీడిస్తున్నారు. జిల్లా కలెక్టర్ పలుమార్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తో సమీక్షలు నిర్వహించినప్పటికీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నా ప్రైవేటు ఆసుపత్రుల వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా విరాజల్లుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. పేద మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి నమ్ముకుని వస్తుంటే అక్కడ పని చేస్తున్న ఔట్సోర్స్ సిబ్బంది మాత్రం కమిషన్ కక్కుర్తి పడి ప్రైవేట్ బాట పట్టిస్తున్నారు. ఇదే అదునుగా చేసుకొని కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు అవసరం లేకున్నా స్కానింగ్, వివిధ టెస్టులు పేరుతో డబ్బులు దండుకుంటున్నారని బాధితులు బహిరంగంగానే ముక్తకంఠంతో ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు అధిక ఫీజులు వసూలు చేస్తున్న ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ వేస్తున్నారు. ప్రభుత్వ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం తోనే తాము ప్రభుత్వ ఆసుపత్రుల మీద నమ్మకం కోల్పోతున్నామని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు ప్రభుత్వ ఆసుపత్రులపై దృష్టి సారించాలని, అప్పుడే ప్రజలకు ప్రభుత్వాసుపత్రులపై నమ్మకం ఏర్పడుతుందని,పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మౌనదీక్ష




**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 6 (నినాదం):** బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్లు అమలు చేయాలని మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం వద్ద నిజామాబాద్ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నాయకులు మౌనదీక్ష చేపట్టారు. రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచడానికి, తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ కో చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు నేటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా మహాత్మ జ్యోతిబాపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద మౌన దీక్షలు, అష్టాంగ ఆందోళనలు చేపట్టామన్నారు. గురువారం నగరంలోని హనుమాన్ జంక్షన్ విగ్రహాల పార్కులో గల మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం వద్ద మౌనదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నిజామాబాద్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ బీసీలకు న్యాయంగా దక్కవలసిన వాటా దక్కే వరకు పోరాటం ఆపేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో సత్య ప్రకాష్, కరిపే రవీందర్, దర్శనం దేవేందర్, కొయ్యడ శంకర్, బగ్గలి అజయ్,చంద్రమోహన్, శ్రీలత, చంద్రకాంత్, సదానంద్, ఆర్టీసీ శ్రీనివాస్, తంగళ్ళపల్లి శ్రీనివాస్, ఓంకార్ మురళి, దయానంద్, ప్రసాద్, నరేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయ మార్కెట్ ఏర్పాటుకు శ్రీకారం



**మధిర, నవంబర్ 6 (నినాదం):** చింతకాని మండలం మత్కేపల్లి ప్రాంతంలో వ్యవసాయ మార్కెట్ ఏర్పాటుకు శ్రీకారం. తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆశయాలు, మార్గ దర్శకత్వం మేరకు మత్తేపల్లి ప్రాంతంలో నూతన వ్యవసాయ మార్కెట్ ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియ వేగంగా కొనసాగుతుంది ఈ ప్రక్రియలో భాగంగా మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ స్థలం పత్రాలను మార్కెటింగ్ అధికారులకు అందజేసిన రెవెన్యూ అధికారులు. ఈ కార్యక్రమంలో భాగంగా, రెవెన్యూ మరియు మార్కెటింగ్ శాఖల అధికారులు సంయుక్తంగా స్థలం పరిశీలించి గుర్తింపు పూర్తి చేసినారు. అనంతరం రెవెన్యూ అధికారుల నుండి మార్కెటింగ్ అధికారులు స్థల స్వాధీన ప్రక్రియను ప్రారంభించినారు. రెవెన్యూ అధికారులు స్థలం యొక్క పత్రాలను మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు కు అందజేశారు. ఈ నూతన మార్కెట్ చింతకాని మరియు ముదిగొండ మండలాల రైతుల ఆర్థిక అభివృద్ధికి కీలక ఘట్టంగా నిలుస్తుందని మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండలం ఎమ్మార్వో బాబ్జి ప్రసాద్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అలీమ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పరస గాని తిరుపతిరావు, వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు మరియు మార్కెట్ పాలకవర్గ సభ్యులు, మత్కేపల్లి, జగన్నాధపురం గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, మరియు జిపిఓలు పాల్గొన్నారు.

## నీలకంఠేశ్వర ఆలయంలో కవిత ప్రత్యేకపూజలు



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 6 (నినాదం):** కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని గురువారం ఉదయం నిజామాబాద్ లోని శ్రీ నీలకంఠేశ్వర్వ స్వామి ఆలయంలో తెలం గాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కుటుంబ సభ్యులతో కలిసి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కవిత మాట్లాడుతూ ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి, కార్తీక మాస శుభాకాంక్షలు తెలిపారు.కార్తీక పౌర్ణమి మరుసటి రోజున ఎప్పటిమాదిరిగానే శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారికి అభిషేకం చేశామన్నారు.ఆ స్వామివారి దయతో జిల్లా ప్రజలు బాగుండాలని కోరుకున్నట్లు తెలిపారు.మొంథా తుపాను వల్ల రకరకాల నష్టాలు జరిగాయని ప్రజలంతా మనోధైర్యంతో ఉండాలని,డెఫినెట్ గా మంచి రోజులు వస్తాయని, మనోధైర్యంతో ఉండాలని కవిత కోరారు.

## హైమదీబజార్‌లో ఆక్రమణలు తొలగింపు



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 6 (నినాదం):** నగరంలోని హైమదీబజార్ లో వ్యాపారస్తులు రోడ్లపైకి వచ్చి వ్యాపారాలను చేయడంతో ట్రాఫిక్ పోలీసులు అక్రమణలను తొలగించారు. హైమదీబజార్ మటన్, చికెన్, ఫిష్ మార్కెట్ లతో పాటు కూరగాయలు విక్రయాలు జరపడంతో టాపిక్ కు తీవ్ర ఏర్పడుతుంది. ప్రతిరోజు పెద్ద ఎత్తున మార్కెట్ నిర్వహిస్తుండడంతో వాహనాలు అటు వైపు వెళ్లాలంటే తీవ్ర అవస్థలు పడుతున్నారు. గురువారం ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ,ట్రాఫిక్ సిఐ పబ్బ ప్రసాద్ ఆధ్వర్యంలో దుకాణాల ఎదుట ఉన్న ఆక్రమాలను తొలగించారు. దుకాణదారులు రోడ్డుపైకి వచ్చి వ్యాపారం నిర్వహించరాదని సూచించారు. ఇరువైపుల రోడ్ల ను ఆక్రమించిన దుకాణాలను తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసు నమోదు



**మణుగూరు నవంబర్ 6 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ఆదివారం రోజు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మూకుమ్మడిగా దాడి చేసి, కార్యాలయంలో ఫర్నిచర్ ను దగ్ధం చేసిన ఘటనలో కాంగ్రెస్, బిఆర్ఎస్ కార్యకర్తలపై కేసు నమోదు చేసినట్టు స్థానిక డిఎస్పి వంగా రవీంద్రారెడ్డి గురువారం పత్రికల వాళ్ళకి విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన అందించిన వివరాలు ప్రకారము కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై 109 మందిపై అట్రాసిటీ కేసులు నమోదవుగా, బిఆర్ఎస్ పార్టీ 10 మంది కార్యకర్తలపై అట్రాసిట్ కేసులు నమోదు చేసినట్లు డిఎస్పి తెలిపారు. అలాగే ఘటనకు సంబంధించిన ఇరు పార్టీ నేతలు కార్యకర్తలు సోషల్ మీడియాలో చట్ట విరుద్ధంగా పోస్టులు పెడుతూ శాంతి భద్రతలకు విఘాథం కలిగిస్తున్నారని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఇరు పార్టీ నాయకులు కార్యకర్తలు శాంతి భద్రతలు పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అని పేర్కొన్నారు.

## మధిర ఆర్యవైశ్య వన సమారాధన



**మధిర, నవంబర్ 6 (నినాదం):** మధిర ఆర్యవైశ్య వన సమారాధన కార్యక్రమం ది 16-11-2025 వ తేదీ ఆదివారం అబ్బూరు వారి తోటలో నిర్వహించ తలంచి బుధవారం మెయిన్ రోడ్డు లోని వినాయకుడి గుడి మరియు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం నందు పూజలు నిర్వహించి శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహంకాళి వెంకట శ్రీనివాసరావు, మిరియాల వెంకటరమణ, చారు గుండ్ల లక్ష్మీ నరసింహమూర్తి, ఇరుకుల్లసురేష్, నంబూరు మురళీకృష్ణ, పల్లబోతు ప్రసాద్ రావు, కాజా చక్రధర్ రావు, నేరెళ్ల శ్రీనివాసరావు వంగవీటి రాజశేఖర్, కోన శ్రీనివాసరావు, కొల్లా శ్రీనివాసరావు, వేములపల్లి ప్రసాద్, సముద్రాల పురుషోత్తం, కపిలవాయి జగన్ మోహన్ రావు, దొడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చిత్తడి భూముల పరిరక్షణతో పర్యావరణానికి పునర్జీవం

**జిల్లాలో 467 వెట్ ల్యాండ్‌లు గుర్తింపు**
**అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి**



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 6 (నినాదం):** వెట్ ల్యాండ్ (చిత్తడి భూములు) పరిరక్షణతో పర్యావరణ సమతుల్యత కాపాడడమే కాకుండా ప్రకృతి వైపరీత్యాలను నివారించవచ్చని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన వెట్ ల్యాండ్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు జిల్లా అటవీ శాఖ అధికారి కమిటీ సభ్యులకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, బాధ్యతలు వివరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వెట్ ల్యాండ్‌ల గుర్తింపు, సంరక్షణ కోసం ప్రభుత్వం 2017లో నిబంధ నలు ప్రవేశపెట్టింది. కలెక్టర్ చైర్మన్‌గా జిల్లా వెట్ ల్యాండ్ కమిటీ ఏర్పాటు చేయబడిందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమి కంగా 11,468 వెట్ ల్యాండ్‌లు గుర్తించ గా ఖమ్మం జిల్లాలో 467 వెట్ ల్యాండ్‌లు 8,911 హెక్టార్ల విస్తీర్ణం లో ఉన్నట్లు తెలిపారు.చెరువులు, రిజర్వాయర్లు, కాల్వల ఫీడర్ చానెల్స్, మత్స్య శాఖ మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పరిధిలోని సమాచారం ఆధారంగా తడి భూములను ధృవీకరించాలని సూచించారు.చిత్తడి నేలలను గుర్తించడం ద్వారా భూ యాజమాన్యంలో మార్పులు రావు. రైతులు, యజమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొన్ని పరిమితులు మాత్రమే అమలవుతాయని స్పష్టం చేశారు. చెన్నైలో ఇటీవల సంభవించిన భారీ వరదలకు చిత్తడి నేలల పరిరక్షణలో నిర్లక్ష్యం ప్రధాన కారణమని ఉదాహరించారు. చిత్తడి భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయకూడదని వ్యర్థాలు వేయరాదని, శుద్ధి చేయని నీటిని వదలరాదని సూచించారు.జిల్లాలో గుర్తించిన చిత్తడి నేలలను 6 నెలల్లోగా నోటిఫై చేయాలని, క్షేత్రస్థాయిలో పర్యటించి నివేదిక సిద్ధం చేయాలని తెలిపారు.చిత్తడి భూములు పక్షులు, జంతువులు,మొక్కలకు ఆవాసాలుగా ఉండి పర్యావరణ సమతుల్యతకు దోహదం చేస్తాయని వివరించారు. చింతకాని మండలాన్ని పైలెట్‌గా ఎంపిక చేసి ముందుగా తడి భూముల గుర్తింపు, సంరక్షణ చర్యలు ప్రారంభించాలని సూచించారు.నీటి వనరుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ సమీపంలో ఉన్న తడి భూములను గుర్తించి రాబోయే మంగళవారం నాటికి ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశిం చారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య,జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య, డిపిఓ ఆశాలత,మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, ఇరిగేషన్ అధికారి టి.వెంకట్రాం,డిప్యూటీ సిఇఓ కె.నాగపద్మజ, ఉద్యానవన అధికారి ఎం.వి.మధుసూదన్, ఇఇ అనన్య, మధిర,వైరా మునిసిపల్ కమిషనర్లు ఏ.సంపత్ కుమార్, యు.గురులింగం, ఖమ్మం మున్సి పల్ హార్టికల్చర్ అధికారిణి బి. రాధిక తదితరులు పాల్గొన్నారు.


## జూబ్లీహిల్స్‌లో ఎమ్మెల్యే భూపతిరెడ్డి విస్తృతంగా ప్రచారం



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 6 (నినాదం):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి శ్రమిస్తున్నారు. గురువారం ఆయన ఎర్రగడ్డ డివిజన్‌లోని గౌతమ్‌పూరి కాలనీలో విస్తృత పర్యటన నిర్వహించారు.317 బూత్‌ల పరిధిలో ప్రజలను కలుస్తూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాలనీలో ప్రజలతో మాట్లాడిన భూపతిరెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. "కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించండి" అంటూ ప్రజలను కోరారు.ప్రతి ఒక్కరు ఈ నెల 11న తమ తమ బూత్‌లలో ఓటు హక్కును వినియోగించి ప్రజాస్వా మ్యంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు, గౌతమ్‌పూరి కాలనీ ఇన్‌చార్జి రవి గౌడ్, సురేష్, నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్పు గంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ మోహన్, మాజీ ఎంపిటీసీ శంకర్, కాలనీ అధ్యక్షులు సుబ్రమణ్యం పాల్గొన్నారు.

# ర్యాగింగ్‌తో జీవితాలు అంధకారం






**యాంటీ ర్యాగింగ్‌పై మెడికల్ కాలేజ్ విద్యార్థులకు**
**అవగాహన కల్పించిన ఖమ్మం ఎసిపి రమణమూర్తి**

**ఖమ్మం, నవంబర్ 06(నినాదం):** ర్యాగింగ్ కు పాల్పడి తమ విలువైన జీవితాన్ని అంధకారం చేసుకోవద్దని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు యాంటీ ర్యాగింగ్ చట్టంపై అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మమత మెడికల్ కాలేజ్ విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సెమినార్ కార్యక్రమానికి హాజరైన ఏసీపీ మాట్లాడుతూ.. విద్య వ్యవస్థలో ర్యాగింగ్ పై నిషేధం ఉందని, సీనియర్స్, జూనియర్స్ పట్ల ర్యాగింగ్‌కు పాల్పడం చట్టాన్ని అతిక్రమించినట్లే అవుతుందని అన్నారు. ఎవరైన విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని, ఈ చర్యల ద్వారా విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడే విధంగా వుంటుందని అన్నారు. విద్యార్థులు సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దని ఎవరైన ర్యాగింగ్‌కు గురైతే తక్షణమే ప్రిన్సిపాల్, యాజమాన్యం లేదా పోలీసులకు సమచారం అందించాలని సూచించారు.ర్యాగింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని కావున విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పోలీసులు కలిసి పనిచేసినప్పుడే ర్యాగింగ్ సంస్కృతిని పూర్తిగా నిర్మూలించగలుతామని పేర్కొన్నారు.చట్టాన్ని తెలుసుకొని భవిష్యత్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యాభ్యాసంపై దృష్టిని నిలిపి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని మీ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకోరావాలన్నారు. తోటి విద్యార్థినుల పట్ల సోదరభావంతో కలిసిమెలిసి విద్యను అభ్యసించాలని, అత్యుత్సాహానికి పోయి జీవితాలను అంధకారం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ, ఖానాపురం హైవేలి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను అధిగమించాలి

**న్యూరాలజిస్ట్ డాక్టర్ ఘట్టినేని సురేష్**



**ఖమ్మం, నవంబర్ 06(నినాదం):** ఖమ్మం సిటీలోని స్తంభాద్రి హాస్పిటల్ లో గురువారం విశ్రాంత పోలీసు అధికారులకు ఆ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకటనారాయణల ఆధ్వర్యంలో నాడీ వ్యవస్థ సంబంధిత ఉచిత వైద్య శిబిరం నిర్వహించినారు. ఈ శిబిరములో ప్రముఖ నాడీ వ్యవస్థ వైద్య నిపుణులు డాక్టర్ ఘట్టినేని సురేష్ ఉచిత పరీక్షలు నిర్వహించి వైద్యం అందించినారు.ఈ సందర్భంగా డాక్టర్ ఘట్టినేని సురేష్ మాట్లాడుతూ నరాల ఆరోగ్యానికి విటమిన్లు ఖనిజాలు మరియు యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని, శారీరక శ్రమ నరాలకు రక్త ప్రసరణ మెరుగుపరుస్తుంది కనుక ఈత, నడక వంటి తక్కువ ప్రభావ వ్యాయామాలు చేయాలని, ఆల్కహాల్ సేవనాన్ని తగ్గించాలని పొగ త్రాగకుండా ఉండాలని, మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవాలని, శారీరక గాయాల నుండి ఎవరికి వారు రక్షించుకోవాలని మరియు నిద్రకు ప్రాధాన్యం ఇవ్వాలని విశ్రాంత పోలీసు అధికారులకు వారి కుటుంబ సభ్యులకు సూచించినారు. ఈ శిబిరంలో వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, విశ్రాంత ఎస్పై లావుడియా రాములు నాయక్, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి, రుద్ర వెంకటనారాయణ మరియు ఇతర సభ్యులు డాక్టర్ సేవలను ఎంతో కొనియాడి పుష్పగుచ్ఛము అందించి అభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఇన్స్పెక్టర్ జి బాబురావు, ఎస్సైలు పుల్లయ్య, లాల్ బహదూర్, వి పూర్ణచంద్రరావు, మహబూబ్ అలీ, వై భోగేశ్వరరావు, సుబ్బారావు, అజీజ్, ముస్తఫా వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలో రాణించాలి

**నవ్య భారతి పాఠశాల చైర్మన్ సంతోష్ కుమార్**
**రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు**
**నవ్య భారతి గ్లోబల్ పాఠశాల విద్యార్థులు**



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 6 (నినాదం) :** రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించి జాతీయస్థాయికి ఎంపిక కావాలని నగరంలోని నవ్యభారతి గ్లోబల్ పాఠశాల చైర్మన్ సంతోష్ కుమార్ అన్నారు. జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక డిఎస్ఏ మైదానంలో ఉమ్మడి జిల్లాల అండర్ 17 జిల్లా స్థాయి పోటీలలో జిల్లా కేంద్రంలోని నవ్య భారతి గ్లోబల్ పాఠశాల విద్యార్థులు బాలుర విభాగములో అమన్ ఖురేషి , మనిత్, గౌతమ్, సుశాంత్, బాలికల విభాగం లో మహిత, వినిష , నాగవైష్ణవి, సహస్ర, శ్రీనిధి లు ఎంపికైనట్లు నవ భారతి గ్లోబల్ పాఠశాల చైర్మన్ సంతోష్ కుమార్ కరస్పాండెంట్ శ్రీదేవి లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయిలో పోటీలో రాణించి ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో సైతం రానించి జాతీయస్థాయి కి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులను ఈ సాయికి ఎదగడానికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు అజ్మత్ ఖాన్ ను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఆంథోనీ, హెచ్ఆర్ డైరెక్టర్ లత వైస్ ప్రిన్సిపల్ సరిత సుధీర్‌లు ఎంపికైన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు.

# నవీన్ యాదవ్‌కు సంపూర్ణ మద్దతు





**వివిధ జిల్లాల యాదవ ప్రతినిధుల సమావేశంలో**
**మల్లి బాబు యాదవ్, పుచ్చకాయల వీరభద్రం**

**ఖమ్మం, నవంబర్ 06(నినాదం):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం చరిత్రలో రికార్డు స్థాయిలో గెలవబోయే నవీన్ యాదవ్ ను చేతగాని దద్దమ్మ లా బీసీ బిడ్డను రౌడీ అనడం సహించబోమని తెలంగాణ రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ ప్రతినిధులు హెచ్చరించారు . గురువారం నాడు హైదరాబాదులో జరిగిన తెలంగాణ రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ ప్రతినిధుల సమావేశం జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ కు సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ముక్తకంఠంతో ప్రకటించారు . ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర నాయకులు మేకల మల్లిబాబు యాదవ్ , టిపిసిసి కార్యదర్శి పుచ్చకాయల వీరభద్రం యాదవ్ లు సమావేశమును ఉద్దేశించి మాట్లాడుతూ నవీన్ యాదవ్ నవ యువ ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం వారి తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ గత 40 సంవత్సరాలు నుండి తనను నమ్ముకున్న ప్రతి ఒక్కరికి , ఎలాంటి ఆపద వచ్చినా నియోజకవర్గ స్థాయిలో నేనున్నానంటూ ప్రతి ఒక్కరిని ఆదుకుంటున్న వ్యక్తులు రేపటి ఎన్నికలలో గెలిస్తే మాకు ఉనికి కూడా ఉండదనే భయం తో ప్రతిపక్షాల నాయకులు , ముఖ్యంగా బి ఆర్ఎస్ నేతలు అగ్రకుల అహంకారంతో నవీన్ యాదవ్ ను రౌడీగా ముద్ర వేసి దుష్ప్రచారం చేస్తున్నారని ఈ విషయాన్ని ఖండిస్తూ ప్రతిపక్షాలు క్షమాపణ చెప్పాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు . తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 50 లక్షల యాదవ జనాభా ఉన్నప్పటికీ ప్రస్తుతం అసెంబ్లీలో ఒక్క యాదవ ఎమ్మెల్యే లేకపోవడం చాలా దురదృష్టమని , నవీన్ యాదవ్ కు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ సమావేశంలో దేగల రాజు యాదవ్ , రేళ్ళ పద్మ కసర బోయిన వనజ , అప్కో గజేందర్ యాదవ్ , డాక్టర్ నారబోయిన నరేష్ యాదవ్ , వేల్పుల చక్రధర, శివ యాదవ్ , కుమార్ చౌదరి యాదవ్ , నాగుల శ్రీను యాదవ్ , డోకు చంద్రశేఖర్ యాదవ్ , మేకల గణేష్ యాదవ్ , నిర్మల్ జిల్లా నుండి గజేంద్ర యాదవ్ , సిద్దిపేట జిల్లా నుండి రాజు యాదవ్ , గజ్జి సూరిబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన

**సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా సమర్ధంగా సేవలు**

**డిజి లాకర్ ద్వారా వైద్య తదితర సేవల వివరాలు**

**డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా వివరాలు పొందుపర్చాలి**

**డేటా-డ్రివెన్ గవర్నెన్స్ - పాలనలో టెక్నాలజీ పై సిఎం చంద్రబాబు సమీక్ష**




**అమరావతి,నవంబర్ 6(నినాదం):** సాంకేతికత ద్వారా ప్రజలకు సుపరిపాలన అందించాలని, గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చి సమర్థంగా వాడాలని సిఎం చంద్రబాబు అన్నారు. రియల్‌టైమ్ గవర్నెన్స్‌లో పౌరుల డేటా పొందుపరిచామని, 42 విభాగాల్లో డేటా మొత్తం అందుబాటులోకి తెచ్చామని సిఎం చంద్రబాబు అన్నారు. డిజిలాకర్‌లో విద్యార్థుల అన్ని ధ్రువపత్రాలు, ప్రజల హెల్త్ రికార్డులు ఉండాల్సిందేనని అన్నారు. వైద్యుడి వద్దకు వెళితే డిజిలాకర్‌లో హెల్త్ రికార్డులు లభించాలి. వీలైనంత త్వరగా దస్త్రాలు పూర్తి చేస్తే ప్రభావవంతంగా ఉంటుంది. డేటా లేక్‌లో అన్ని విభాగాల డేటా తెలుసుకోవచ్చు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా టెక్నాలజీని వినియోగించాలి. రూల్ ప్రకారం లేకపోవడం వల్ల 60-70 శాతం పనులు లిటిగేషన్లలో ఉంటున్నాయి. ఏఐని వాడితో జీవోల ద్వారా లిటిగేషన్లు రాకుండా నివారించవచ్చన్నారు. శాఖలవారీగా లక్ష్యాలు, సాధించిన అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మంత్రులు, ఉన్నాధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయం లో డేటా-డ్రివెన్ గవర్నెన్స్ - పాలనలో టెక్నాలజీ - ఆర్టీజీఎస్‌తో సమన్వయంపై మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాఖల వారీగా ఎవరు, ఎన్ని దస్త్రాలు ఎన్ని రోజుల్లో క్లియర్ చేస్తున్నారో తెలపాలన్నారు. ఇటీవల తుపానులో సాంకేతికతతో ప్రాణ, ఆస్తి నష్టం తగ్గించగలిగాం. డేటా ఆధారిత పాలన అత్యంత కీలకమైన అంశంగా మారింది. దీర్ఘ, మధ్య, స్వల్పకాలిక లక్ష్యాల మేరకు ప్రణాళికలు రూపొందించాలి. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలు రూపొందించాం. 2017 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాల మేరకు అందరూ పనిచేయాలి. టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ఎ÷-లాన్‌ను అమలు చేస్తాం. ప్రతి నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ పనిచేస్తుందని సీఎం చంద్రబాబు చెప్పారు. దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని అన్నారు. అదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని.. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించామని వెల్లడించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే లక్ష్యం కావాలని సూచించారు. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్థంగా ఆ విభాగాన్ని వినియోగించుకుందామని అధికారులకు తెలిపారు. అంతా కలిసి కట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫానును టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగామని సీఎం అన్నారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందని చెప్పుకొచ్చారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. సీఎఫ్‌ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్థంగా వనరుల్ని వినియోగించగలుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని సీఎం తెలిపారు. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నామని అన్నారు. నెలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచించారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతీ నియోజకవర్గానికి ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి విజన్ ఎ÷-లాన్ అమలు చేస్తామన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నామని.. దానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రస్తుతం రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోందని.. సిటిజెన్ డేటా అంతా క్రోడీకరించామని సీఎం తెలిపారు. అంగన్‌వాడీల స్థాయి నుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలని అధికారులకు సూచించారు. అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్క చోటే క్రోడీకరించి నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నామని వెల్లడించారు. ఈ డేటా ద్వారా రియల్ టైమ్‌లోనే అనలటిక్స్ చేసి వాటి ద్వారా తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉందని చెప్పుకొచ్చారు. ప్రిడిక్టివ్ అనలటిక్స్‌కు కూడా టెక్నాలజీ ద్వారా సాధ్యం అవుతోందన్నారు. ప్రజల సంక్షేమం కోసం, పాలన కోసం భారీస్థాయిలో బ్జడెట్ వ్యయం చేస్తున్నామని.. నిధులు వ్యయం సమర్ధంగా జరగాలని సూచనలు చేశారు. ప్రస్తుతం ఇ-÷ల్స్ కూడా అందరికీ అందుబాటులో ఉన్నాయని.. ఎంత వేగంగా నిర్ణయం తీసుకుంటున్నారన్నదే ప్రశ్న అని అన్నారు. గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేదని గుర్తుచేశారు. ఈ పరిస్థితి అంతా మారిపోవాలని... కేంద్రం తీసుకొచ్చిన డీజీ లాకర్‌ను సమర్థంగా వినియోగించాలని ఆదేశించారు. అందరూ అన్ని శాఖలలోని సమాచారాన్ని తెలుసుకుని దానిని గుర్తించి పనిచేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాల వల్ల చాలా ప్రాణాలు పోయాయని అన్నారు. శ్రీకాకుళంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాటి ప్రమాదం జరిగిందని.. ఒక సంఘటన తర్వాత ఆయా తప్పులు దిద్దుకోవాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ఎస్ఓపీ ఉన్నా దానిని ఎందుకు పాటించలేక పోతున్నాని ప్రశ్నించారు. పీపుల్స్ పాజిటివ్ పర్సెప్షన్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గత పాలకుల హయాంలో ఎక్సైజ్‌లో తీవ్రమైన అవకతవకలు జరిగాయని విమర్శించారు. వాటన్నింటినీ సరిచేస్తుంటే మళ్లీ ప్రభుత్వంపైనే బ్లేమ్ గేమ్ వేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నా యన్నారు. పారదర్శకత పాటించటంతో పాటు దానిని ప్రజలకు కూడా సరిగ్గా చెప్పుకోవాలని తెలిపారు. పోలీసు విభాగానికి సంబంధించిన వివరాలు కూడా డేటా లేక్‌కు అనుసంధానం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ సమీక్షలో మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌ఓడీలు పాల్గొనగా... జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

## తొలివిడతలో 60.13శాతం పోలింగ్

**-ప్రశాంతంగా ముగిసిన పోలింగ్**

**-డిప్యూటి సిఎం సిన్హా కారుపై దాడి**

**పాట్నా,నవంబర్6(నినాదం):** దేశమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన బీహార్ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్ పూర్తయింది. సాయంత్రం 5 గంటల సమయం వరకు 60.13 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. బీహార్ రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గానూ ఈ రోజు తొలిదశ పోలింగ్‌లో భాగంగా 121 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. మిగిలిన అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ ఉంటుంది. మొత్తం 121 నియోజకవర్గాల్లో పోలింగ్ దాదాపు ప్రశాంతంగానే జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో మాత్రం కాస్త ఆందోళన నెలకొంది. బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు . విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ హింసాత్మకంగా మారింది. గురువారం ఉదయం 7 గంటలకు తొలి దశ పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ సమయంలో బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో ఈ ఘటన చోటుచేసుకుంది. తన కాన్వాయ్‌పై ఆర్జేడీ కార్యకర్తలు దాడి చేశారని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ ఆటవిక పాలన తప్పదని విజయ్ కుమార్ సిన్హా హెచ్చరించారు. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు. విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించి వీడియో వైరల్‌గా మారింది. తన నియోజకవర్గంలో ఓ పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఆర్జేడీ కార్యకర్తలు ప్రయత్నించారని, దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం చర్యలు తీసుకోలేదని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం పోలీసులు, భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి జనసమూహాన్ని వెనక్కి నెట్టి, విజయ్ కుమార్ సిన్హా కాన్వాయ్‌ను సురక్షితంగా అక్కడి నుంచి పంపించారు. ఈ ఘటనపై ఎలక్షన్ కమిషన్ స్పందించింది.

# ఈగిల్ వ్యవస్థతో గంజాయి రహిత ఏపి

**దాడులతో మారుతున్న పరిస్థితులు**

**డ్రగ్స్, గంజాయిలకు వ్యతిరేకంగా ప్రచారం**

**గెపట్టుబడ్డ గంజాయి**

**స్మగ్లర్ జగన్ అనుచరుడు వివరాలు వెల్లడించిన హోంమంత్రి అనిత**



**అమరావతి,నవంబర్ 6(నినాదం):** ఈగల్ వ్యవస్థను స్థాపించాక ఏడాదిన్నరలో రాష్ట్రాన్ని జీరో గంజాయిగా మార్చామని హోంమంత్రి అనిత తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నామని అన్నారు. మంగళగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే నినాదాన్ని స్కూల్ స్థాయిలోకి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. గతంలో గంజాయికి బానిసగా మారిన పిల్లలను చూసి తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారన్నారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే ఈగల్ వ్యవస్థను తీసుకొచ్చినట్లు వివరించారు. డ్రగ్స్ వల్ల వచ్చే అనర్థాలు, కేసుల్లో ఇరుక్కుంటే వచ్చే నష్టాలేంటో అవగాహన కల్పిస్తున్నాం. యువత భవిష్యత్తుపై మాట్లాడే హక్కు జగన్‌కు లేదు. డ్రగ్స్ దందా చేసిన వాళ్లకు ఆయన ఒత్తాసు పలుకుతున్నారా? మాదకద్రవ కేసులో అడ్డంగా దొరికిన కొండారెడ్డి నేతృత్వంలో జగన్ శిక్షణ కార్యక్రమాలా? అతడిని పార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా విద్యార్థులతో సమావేశాలా అని ప్రశ్నించారు. 2019-24 మధ్య దేశంలో గంజాయి ఎక్కడ దొరికినా దాని మూలాలు ఏపీలో ఉన్నాయని చెప్పుకొనే పరిస్థితి. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌దని మండిపడ్డారు. స్కూల్ పిల్లల బ్యాగ్‌ల్లోకి కూడా దాన్ని చేర్చిన ఘనత ఆయనది. డ్రగ్స్, గంజాయిపై వైకాపా హయాంలో ఒక్క సమీక్ష అయినా చేశారా? కానీ సీఎం చంద్రబాబు దీని నిర్మూలనకు ఆరుగురు మంత్రులతో ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేశారు అని అనిత తెలిపారు. వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రెడ్డి.. ఇటీవల డ్రగ్స్ వాడుతూ ఈగల్ టీంకు పట్టుబడ్డారు. ఈ క్రమంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, కొండారెడ్డి కలిసి ఉన్న ఫోటోలను హోంమంత్రి వంగలపూడి అనిత గురువారం మీడియాకు విడుదల చేశారు. ఈ క్రమంలో వైసీపీ నేతలపై హోంమంత్రి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ నేతలు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. డ్రగ్స్, గంజాయి ఏపీలో లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డ్రగ్స్ వద్దు బ్రో అని కూటమి ప్రభుత్వం అంటుంటే... వైసీపీ నేతలు డ్రగ్స్ కావాలి బ్రో అంటున్నారంటూ కామెంట్స్ చేశారు. ఈగల్ వ్యవస్థను ప్రారంభించాక యువత డ్రగ్స్ వాడకం తగ్గించిందన్నారు. విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ వాడుతూ ఈగల్ టీంకు దొరికిపోయారని తెలిపారు. కొండారెడ్డి యువతకు డ్రగ్స్ ఇచ్చి పాడు చేస్తుంటే జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కొండారెడ్డిని పార్టీ నుంచి జగన్ ఎందుకు సస్పెండ్ చేయలేదని నిలదీశారు. డ్రగ్స్ వాడే వాళ్లకి పార్టీలతో సంబంధం లేదన్నారు. యూనివర్సిటీ విద్యార్థులకు కొండారెడ్డి డ్రగ్స్ ఇస్తున్నాడని తెలిపారు. తప్పు చేస్తే ఏ పార్టీ వ్యక్తి అయినా చర్యలు తీసుకుంటామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

# వైసిపి హయాంలో గంజాయి అడ్డాగా విశాఖ

**డ్రగ్స్‌తో పట్టుబడిన వైసిపి యువనేత కొండారెడ్డి**

**అతడిపై ఎందుకు చర్యలు తీసుకోలేదన్న పట్టాభి**



**విశాఖపట్నం,నవంబర్ 6(నినాదం):** జగన్ హయాంలో విశాఖను డ్రగ్స్ అడ్డాగా మార్చారని వైసీపీపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో గంజాయి కంటైనర్, పెద్ద ఎత్తున గంజాయి దొరికేవన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ నేతల అరాచకాలు ఆగడం లేదని... విశాఖలో వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రెడ్డి డ్రగ్స్‌తో పట్టుబడ్డారని అన్నారు. వైసీపీ యువజన విభాగం డ్రగ్స్ ముఠాగా మారిందని.. రెడ్ హ్యాండెడ్‌గా కొండా రెడ్డి దొరికారంటూ వ్యాఖ్యలు చేశారు. కొండారెడ్డి దొరకగానే వైసీపీ నేతలు ఏవేవో మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇప్పటి వరకు కొండారెడ్డిపై జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ విషయంలో గుడివాడ అమర్నాథ్ కూడా స్పందించాలని డిమాండ్ చేశారు. వైసీపీ నేతలు రేవ్ పార్టీ చేసుకున్నట్లు సమాచారం వచ్చిందని... విచారణ జరిపిస్తామని అన్నారు. వైసీపీ నేతలు యువతకు డ్రగ్స్ సరఫరా చేసి.. రప్పా రప్పా రాజకీయాలు చేయాలని అనుకుంటారా అంటూ ÷ర్ అయ్యారు. డ్రగ్స్‌పై కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని.. ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. విశాఖలో కానీ, ఎక్కడైనా సరే.. ఎవరైనా డ్రగ్స్ సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వచ్చిందంటే అంతా చంద్రబాబు కృషి వలనే అని అన్నారు. డేటాకి మైండ్ అప్లై చేస్తే... ఏఐ అని జగన్ అంటారా? ఆయన ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియట్లేదు అంటూ ఎద్దేవా చేశారు. మొదట గూగుల్ సెంటర్‌ను వైసీపీ నేతలు వ్యతిరేకించారని.. అందరూ ఉమ్ము వేస్తే ఇప్పుడు సమర్థిస్తున్నారని పట్టాభి వ్యాఖ్యలు చేశారు. పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు విశాఖకు వస్తున్నారని పట్టాభి అన్నారు. విశాఖలో 14, 15 తేదీల్లో సీఐఐ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లను సమీక్షించామని తెలిపారు. ఈ సమ్మిట్‌ను విజయవంతం చేయడానికి జీవీఎంసీ అద్భుతంగా పనిచేస్తోందని.. మేయర్ పీలా శ్రీనివాసరావును అభినందిస్తున్నామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ సదస్సును నిర్వహిస్తున్నామని.. మూడు వేల మందికిపైగా ప్రతినిధులు వస్తారని చెప్పారు. పది లక్షల కోట్ల ఒప్పందాలు జరుగుతాయని.. ఏడున్నర లక్షల ఉద్యోగాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ సదస్సు ద్వారా జీరో వేస్ట్ కాన్సెప్ట్‌కు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో ఎక్కడా ఎ÷-లాస్టిక్ లేకుండా చూస్తున్నామని.. కేజీ బాటిల్స్‌ను ఉపయోగిస్తున్నామని కొమ్మారెడ్డి పట్టాభి వెల్లడించారు.

## నకిలీ హాల్‌మార్క్‌తో నగల విక్రయాలు

**-గుంటూరులో బిఎస్ఐ ఆకస్మిక సోదాలు**




**గుంటూరు,నవంబర్6(నినాదం):** నగరంలోని లాలాపేట ప్రాంతంలోని పలు బంగారం దుకాణాల్లో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్(బీఐఎస్) అధికారులు ఆకస్మిక సోదాలు నిర్వహించారు. హాల్‌మార్క్ లేకుండా నగలు విక్రయిస్తున్న దుకాణాలను గుర్తించిన అధికారులు.. ఆభరణాల నాణ్యతను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా తక్కువ నాణ్యత గల బంగారు నగలను వినియోగదారులకు విక్రయిస్తున్నట్టు సోదాల్లో గుర్తించారు. నకిలీ హాల్ మార్క్‌లను సైతం దుకాణదారులు వేస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా బంగారు ఆభరణాలను విక్రయించే వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ జాయింట్ డైరెక్టర్ టి.అర్జున్ తెలిపారు.

## గ్రామసచివాలయాలకు కొత్తరూపు

**అమరావతి, నవంబర్ 6(నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ సచివాలయాల వ్యవస్థకు కొత్త రూపురేఖలు ఇవ్వడానికి సీఎం చంద్రబాబు ప్రభుత్వం సిద్ధమవుతోంది. గ్రామ సచివాలయాలకు కొత్త పేరు పెట్టే దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి. ఇకపై వాటిని విజన్ యూనిట్స్ గా పిలవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జరిగిన మంత్రులు, అధికారుల సమీక్ష సమావేశంలో సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. గ్రామ సచివాలయాల వ్యవస్థ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించే విధంగా రూపకల్పన చేయాలి. అందుకే వాటిని విజన్ యూనిట్స్‌గా మార్చుతున్నాం. ఇవి భవిష్యత్తులో ప్రజా సేవలకు కేంద్ర బిందువుగా నిలుస్తాయని చెప్పారు. ఇకపై ఈ విజన్ యూనిట్స్ ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా, సమర్థంగా అందించేందుకు ప్రత్యేక సాంకేతిక పద్ధతులను ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. పౌరులకు అవసరమైన సంక్షేమ పథకాలు, రికార్డులు, సర్టిఫికేట్లు, ప్రభుత్వ సహాయ పథకాలను ఒకే వేదికపై అందించే విధంగా ఈ యూనిట్స్ పని చేయనున్నాయి. సీఎం చంద్రబాబు విజన్ యూనిట్స్ రాష్ట్ర భవిష్యత్ పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తాయని, గ్రామస్థాయి పాలనను ఆధునిక సాంకేతికతతో మిళితం చేస్తామని తెలిపారు.

## ద్రోణి ప్రభావంతో ఎపిలో నేడు వర్షాలు



**అమరావతి, నవంబర్6 (నినాదం):** ద్రోణి ప్రభావంతో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కోనసీమ, పశ్చిమ గోదావరి, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రస్తుతం నైరుతి బంగాళాఖాతం నుండి ఉత్తర కేరళ వరకు తమిళనాడు మీదుగా ద్రోణి కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కోస్తా తీరానికి ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఓ ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, దాని కారణంగా ఏపీలోని పలు జిల్లాల్లో ఈ రోజు(గురువారం) వర్షాలు పడతాయని వెల్లడించింది. కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని విపత్తు నిర్వహణ సంస్థ ప్రకటించింది.

# ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

**జెండా ఊపి ప్రారంభించిన పిసిసి చీఫ్ షర్మిల**




**విజయవాడ,నవంబర్ 6(నినాదం):** బీజేపీ దొంగ ఓట్లకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ఇప్పటికే సంతకాల సేకరణ చేపట్టింది. ప్రజల నుంచి సేకరించిన సంతకాలను హస్తం నేతలు ట్రక్కులో ఢిల్లీకి పంపించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ట్రక్కును జెండా ఊపి ప్రారంభించారు. ఓట్ చోర్... గద్దీ చోర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. దొంగ ఓట్లకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల సేకరణ మొదలు పెట్టామని.. అన్ని రాష్ట్రాల సంతకాలను రామ్ లీలా మైదానానికి తెస్తామన్నారు. అక్కడ నుంచి రాష్ట్రపతికి అందజేయనున్నట్లు వైఎస్ షర్మిలా రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ బుధవారం హైడ్రోజన్ బాంబ్ పేల్చారని.. దొంగ ఓట్లపై ఒక్కొక్కటిగా రాహుల్ గాంధీ బయటకు తీస్తున్నారని తెలిపారు. హర్యానాలో రెండు కోట్ల ఓట్లు ఉంటే.. 25 లక్షల దొంగ ఓట్లు ఉన్నాయని.. ఎనిమిది మందికి ఒక దొంగ ఓటు చేర్చారని అన్నారు. లక్షా 18 వేల ఓట్ల తేడాతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని షర్మిల అన్నారు. అయితే 25 లక్షల దొంగ ఓట్లు చేర్చారు కాబట్టే బీజేపీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. అంటే దొంగ ఓట్లు లేకుంటే బీజేపీకి అధికారంలేదన్నారు. హర్యానాలో కాంగ్రెస్‌కే ప్రజలు పట్టం కట్టారని తేలిందని షర్మిల తెలిపారు. సర్వేలు కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఇచ్చాయని గుర్తుచేశారు. అయినా బీజేపీ ఎలా గెలిచిందో ఇప్పుడు రాహుల్ గాంధి బయట పెట్టారన్నారు. ఎన్నికల సంఘం కూడా బీజేపీకి ఆర్ఎస్ఎస్‌గా పని చేస్తోందని ఆరోపించారు. బీజేపీ అన్ని వ్యవస్థలను ఇప్పటికే భ్రష్టు పట్టించిందని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా భ్రష్టు పట్టేలా చేసిందని మండిపడ్డారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేశారని విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం కాపాడటానికి పోరాటం చేశారన్నారు. దేశ వ్యాప్తంగా ఆయన పోరాటం చేస్తున్నారని అన్నారు. ఓటర్ల జాబితా డిజిటల్ రూపంలో ఇవ్వాలని కోరినా స్పందన లేదన్నారు. కాంగ్రెస్‌కు బలం ఉన్న ప్రాంతాల్లో దొంగ ఓట్లు ఎక్కించారని ఆరోపించారు. ఇలా అనేక రాష్ట్రాల్లో దొంగ ఓట్లతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్యలు చేశారు.

## పరకామణి చోరీ కేసు

**సిసి టివి ఫుటేజ్ పరిశీలించిన సిఐడి డిజి**



**తిరుమల,నవంబర్6(నినాదం):** తిరుమలలో జరిగిన పరకామణి చోరీ కేసు దర్యాప్తును హైకోర్టు ఆదేశాలతో ఏపీ సీఐడీ వేగవంతం చేసింది. 20 మంది సభ్యులతో ఐదు బృందాలుగా ఏర్పడి వివిధ కోణాల్లో కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ తెలిపారు. ప్రధాన కార్యాలయంలో మరో 10 మంది సాంకేతిక సిబ్బంది దర్యాప్తులో పాలుపంచుకుంటున్నారన్నారు. పరకామణి భవనం, సీసీటీవీ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించినట్టు చెప్పారు. పరకామణిలో చోరీకి సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు పరిశీలించామని తెలిపారు. ఈ కేసులో నిందితుడు రవికుమార్‌కు తమిళనాడు, కర్ణాటక, హైదరాబాద్, తిరుపతిలో ఆస్తులున్నట్టు సీఐడీ గుర్తించింది. ఇంకా ఎక్కడెక్కడ ఆస్తులున్నాయో సమగ్రంగా విచారించి డిసెంబర్ రెండో తేదీ నాటికి హైకోర్టుకు నివేదిక సమర్పిస్తామని డీజీ తెలిపారు. పరకామణి చోరీ కేసు సమగ్ర దర్యాప్తునకు ప్రజల సహకారం అవసరమని, నిందితుడి వివరాలు తెలిసినవారు 94407 00921 ఫోన్ నంబరుకు లేదా జీటణఇ-తిటఅజూ.ఐనీల.తిని మెయిల్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

# పత్తి రైతులను వెంటనే ఆదుకోండి

**-కొనుగోళ్లలో ప్రత్యేక దృష్టి పెట్టాలి**


**-కేంద్రమంత్రికి లేఖ రాసిన అచ్చన్నాయుడు**



**అమరావతి,నవంబర్ 6(నినాదం):** రాష్ట్రంలో పత్తి రైతుల సమస్యలపై కేంద్ర టెక్స్‌టైల్స్ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు మంత్రి అచ్చెన్నాయుడు లేఖ రాశారు. మొంథా తుఫాను ప్రభావంతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతిందని, రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరలకు పత్తి అమ్ముకోవాల్సి వస్తోందని లేఖలో వెల్లడించారు. రాష్ట్రంలో 2025-26 ఖరీఫ్ సీజన్‌లో 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు, 8 లక్ష మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సీఎం ఏపీపీ, ఆధార్ ఆధారిత ।-పంట వ్యవస్థ ద్వారా పత్తి కొనుగోళ్లు డిజిటల్ విధానంలో నిర్వహిస్తోందని తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్‌ను రాష్ట్ర అనుసంధానం చేసిన తర్వాత సాంకేతిక సమస్యలు తలెత్తి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లేఖలో వివరించారు. రైతుల వివరాలు రియల్ టైమ్‌లో సమన్వయం అయ్యేలా చేయాలని కోరారు. రైతులు సమీప జిల్లాలోని జిన్నింగ్ మిల్లులలో పత్తి విక్రయించుకునేలా మ్యాపింగ్ చేయాలని అన్నారు. రైతులు దూరప్రాంతాలకు వెళ్లకుండా ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని వినతి చేశారు. గుంటూరులో ప్రత్యేక సాంకేతిక సిబ్బందిని నియమించాలని కోరారు. వర్షానికి తడిసిన లేదా రంగు మారిన పత్తిని తగిన ధరకు కొనుగోలు చేయాలన్నారు. సహజ విపత్తుతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కేంద్రం తక్షణ సహకారం అందించాలని మంత్రి అచ్చెన్నాయుడు లేఖలో విజ్ఞప్తి చేశారు.

## ఏపిలో మెడికల్ విద్య ప్రైవేటీకరణ

**అమరావతి,నవంబర్6(నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ విద్యారంగంపై సీఎం చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు చేతుల్లోకి ఇవ్వడం దరిద్రపు పని అని ఆయన వ్యాఖ్యానించారు. జగన్ మాట్లాడుతూ.. మూడేళ్లలో మేము 17 మెడికల్ కాలేజీలు ప్రారంభించాం. ప్రతి జిల్లాలో గవర్నమెంట్ కాలేజీలు ఏర్పరిచాం. కానీ చంద్రబాబు ఒక్క మెడికల్ కాలేజీ కూడా తీసుకురాలేదు. ఇప్పుడు వాటిని ప్రైవేట్ వారికి అప్పగించాలనే ప్రయత్నం చేస్తున్నారు. సంవత్సరానికి వెయ్యి కోట్లు ఖర్చు చేసి అయినా ప్రజల ఆరోగ్య భవిష్యత్తును కాపాడాలని అన్నారు. చంద్రబాబు మంచి చేయకపోగా, చెడు చేస్తున్నారని విమర్శించిన ఆయన, విద్యార్థులు దీనిపై ప్రశ్నించాల్సిన బాధ్యత ఉందన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 12న ర్యాలీలు నిర్వహిస్తాం. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై డిసెంబర్‌లో ఆందోళనలు చేపడతాం. అంతవరకు చంద్రబాబుకు సమయం ఇస్తున్నామని జగన్ చెప్పారు. అంతేకాకుండా.. 'మా వైసీపీ ప్రభుత్వం పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేసింది. విద్యా దీవెన కింద రూ.12,609 కోట్లు ఇచ్చాం. వసతి దీవెన కింద ప్రతి విద్యార్థికి రూ.20 వేల చొప్పున అందించాం. పేద కుటుంబాలు అప్పుల పాలు కాకుండా చూశాం అని గుర్తుచేశారు. పేదలకు చదువు భారం కాకూడదు. కానీ ఈ ప్రభుత్వం అన్నింటినీ ధ్వంసం చేస్తోంది. పిల్లలు చదవకూడదనే ఉద్దేశంతో చంద్రబాబు పనిచేస్తున్నారు. రూ.4,200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, రూ.2,200 కోట్ల వసతి దీవెన పెండింగ్‌లో ఉంచారు. మా హయాంలో ప్రభుత్వ రంగంలోనే 6.3 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం.




# అమెరికాలో ట్రంప్ వ్యతిరేక పవనాలు !

సంపాదకీయం

ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక ఏడాదిలోనే వపరీతమైన వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. తమ దేశంలోనే గాకుండా ప్రపంచం యావత్తు ఇప్పుడు ట్రంప్ తీరుపై మండిపడుతోంది. పెద్దన్న పాత్రలో ప్రపంచానికి మేలు చేయడం, దేశీయంగా ఆదరణ పొందడంలో ట్రంప్ విఫలమ్యారు. అంతేకాదు ప్రతి ఒక్కరూ ట్రంప్ దిగిపోవాలనే కోరుకుంటున్నారు. ముఖ్యంగా స్థానికంగా అమెరికా ప్రజలు కూడా ట్రంప్ తీరుపై ఆగ్రహంతో రగిలిపోతున్నారు. అందుకు తాజాగా జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనం. ప్రపంచాన్ని పలు రకాలుగా బెదిరిస్తూ, వీరంగాలు వేస్తున్న డోనాల్డ్ ట్రంప్‌కు జోహ్రాన్ మమ్దానీ విజయం నైతికంగా పెద్ద ఎదురుదెబ్బ. అంతేగాకుండా రాజకీయంగా ఘాటైన హెచ్చరికగా కూడా చూడాలి. జాత్యహంకార హుంకరింపులను, వర్ణ వివక్షలను అధిగమించి ఆసియా, ఆఫ్రికా సంతతికి చెందిన అమెరికా పౌరులు ప్రతిష్ఠాత్మక స్థానిక ఎన్నికల్లో ఓటర్ల హృదయాలను చూరగొనడం అపూర్వమే గాకుండా, అద్వితీయంగానూ గుర్తించాలి. న్యూయార్క్, వర్జీనియా, న్యూజెర్సీల్లో డెమాక్రట్లు గెలవడం ట్రంప్ చాపకింద నీరు చేరించదనే చెప్పలి. వివిధ కీలక పదవులను గెలుచుకొని వీరుచరిత్రను సృష్టించడం కన్నా ట్రంప్‌కు సవాల్ విసిరారని చెప్పాలి. న్యూయార్క్ మహానగర మేయర్ పదవికి హోరాహోరీగా జరిగిన పోరులో జోహ్రాన్ మమ్దానీ అద్వితీయ విజయం సాధించారు. వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి గజాలా హష్మీ ఎన్నికయ్యారు. సిన్ సినాటీ మేయర్ పదవికి ఆఫ్తాబ్ పురేవాల్ రెండోసారి ఎన్నికై రికార్డు సాధించారు. అందులోనూ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సవతి తమ్ముడు కోరీ బౌమాన్‌ను ఆయన చిత్తుగా ఓడిరచడం మరో విశేషం. వీరందరూ డెమొక్రాట్ అభ్యర్థులు కావడం ఇంకో విశేషం. అమెరికా స్థానిక ఎన్నికల్లో డెమాక్రట్ల విజయం ట్రంప్ పాలనాతీరుపై ప్రజల్లో పెల్లుబుకుతున్న ఆగ్రహానికి నిదర్శనగంఠ చూడాలి. ఈ విజయ పరంపరలో న్యూయార్క్ ప్రత్యేకంగా నిలిచింది. ప్రపంచ మహా నగరాల్లో అగ్రస్థానంలో నిలిచే న్యూయార్క్ మేయర్ పదవిని పిన్నవయస్కుడైన మమ్దానీ చేజిక్కించుకోవడం ఓ చరిత్ర అయితే..అతను ట్రంప్‌కు సవాల్ విసరడం మరో చరిత్రగా గుర్తించాలి. దేశాధ్యక్షుడయిన ట్రంప్ వ్యతిరేక ప్రచారం చేసినా అతడు ధిక్కరించి నిలిచాడు. మాజీ గవర్నర్ ఆండ్రూ కూమో, రిపబ్లికన్ కర్టిస్ స్లీవాలను మట్టి కరిపించారు. బహుళజాతులతో కూడిన సుమారు 90 లక్షల జనాభా, 254 బిలియన్ డాలర్ల భారీ బడ్జెట్‌తో కూడిన న్యూయార్క్ నగర మేయర్ పదవి అమెరికా రాజకీయాల్లో కీలక స్థానం ఆక్రమిస్తుంది. ఆ నగర మేయర్లు దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థాయిలో ఉంటారు. అలాంటి కీలక పదవిని దక్కించుకునేందుకు మమ్దానీ విలక్షణ పోరాటాన్ని వీరోచితంగా నడిపారు. డెమొక్రాటిక్ సోషలిజం తన సిద్దాతం అని బాహాటంగా చాటుకున్న మమ్దానీ దేశానికి కుబేరులు అవసరం లేదని ఢంకా బజాయించి మరీ చెప్పడం విశేషం. దాంతో సంపన్నులు వందల వేల కోట్ల డబ్బు గుమ్మరించి అతడిని ఓడిరచాలని చూశారు. కొందరు కార్పొరేట్లు నామమాత్రంగా మద్దతు తెలిపినా ఎన్నికల నిధులు మాత్రం విదల్చకపోవడం గమనార్హం. పేదల కొద్దిపాటి చందాలతో పోటీచేసి పెద్దలకు చుక్కలు చూపించారు మమ్దానీ. మేక్ అమెరికా గ్రేట్ అగైన్ వంటి జాతీయవాద నినాదాలతో రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ న్యూయార్క్‌లో మమ్దానీని ఓడిరచేందుకు గట్టిగా కృషిచేశారు. వివక్షాపూరిత ప్రచారాన్ని మమ్దానీ ప్రజా సంక్షేమ నినాదాలతో ఢీకొట్టారు. అమెరికా గొప్పదేశం కావాలంటే సామాన్యుల సమస్యలు నెరవేరడం తక్షణ అవసరమని సంక్షేమ హామీలతో సవాల్ విసిరారు. అణ్వస్త్రాల కన్నా ప్రజలకు అన్నవస్త్రాలు ముఖ్యమని చాటిచెప్పారు. కూడూ, గూడూ, గుడ్డా కావాలని దేశ నాయకత్వానికి గడ్డిపెట్టారు. శుష్క జాతీయవాద నినాదాలను ప్రజావాణితో ఎదుర్కొన్నారు. సంపన్న అమెరికాకు మరోసారి పేదల బాగోగులను గుర్తుచేసి గుణపాఠం చెప్పారు. ట్రంప్ విధానాలకు ఈ విజయ పరంపర చెంపపెట్టు లాంటిది. రిపబ్లికన్ ఉడుం పట్టులో బిగుసుకుపోయిన అమెరికాలో మారుతున్న ఆలోచనా ధోరణికి ఈ విజయాలు అద్దం పట్టాయి. ముఖ్యంగా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న వలస వ్యతిరేక విధానాలపై నిరసనగా కూడా ఈ విజయాలను చూడాల్సి ఉంటుంది. ట్రంప్ రెండోసారి అధజకారం చేపట్టాక జరిగిన ఈ అతిపెద్ద ఎన్నికల ఫలితాలు డెమొక్రాట్లకు మంచి ఉత్సాహాన్ని ఇచ్చాయి. న్యూయార్క్‌ను మమ్దానీ గెలుచుకోవడంతో పాటు, న్యూజెర్సీ, వర్జీనియా గవర్నర్లుగా డెమొక్రటిక్ పార్టీకి చెందినవారే గెలవడం విశేషం. ట్రంప్ పార్టీ, ఆయన బృందం, మతవాదులూ మితవాదులు కలసికట్టుగా ముస్లిం వ్యతిరేకతను ఎంతగా రేపినప్పటికీ మమ్దానీ, హష్మీల విజయం ఆపలేకపోయారు. డెమొక్రాటిక్ పార్టీ తరఫున నగర మేయర్ అభ్యర్థిత్వానికి పోటీపడిన పదకొండుమందిని వెనక్కునెట్టి మమ్దానీ ఎన్నికకావడం మిగతా ప్రపంచాన్ని ఆకర్షించింది, ట్రంప్‌ను భయపెట్టింది. అతని విజయం ఖాయమని అర్థం అవుతున్నకొద్దీ ట్రంప్ దాడిహెచ్చింది, దూకుడు పెరిగింది. ఓటర్లకు మమ్దానీ మత, సైద్ధాంతిక మూలాలను ట్రంప్ పదేపదే గుర్తుచేస్తూ, ఈ కమ్యూనిస్టు ఏలుబడిలో నగరం నాశనమైపోతుందని హెచ్చరించారు. వెయ్యేళ్ళ విఫలకమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలోకితెచ్చి ఆర్థికంగా, సామాజికంగా నగరాన్ని భ్రష్టు పట్టిస్తాడన్నారు. మమ్దానీని ఎన్నుకుంటే నిధులివ్వకుండా నగరాన్ని నిలువునా మాడ్చేస్తానని కూడా పౌరులను ట్రంప్ బెదిరించారు. మమ్దానీ కనుక గెలిస్తే తమ పెట్టుబడిదారీ సమాజం మీద ఆ ప్రభావం అధికంగా ఉంటుందని ట్రంప్ భయం. పునాదిలోనే దానిని చిదిమేయడానికి తన పార్టీని ఈ ఎన్నికల్లో పోటీచేయనివ్వకుండా, డెమొక్రాటిక్ పార్టీ తిరుగుబాటు అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆండ్రూ కుమోకు మద్దతు ప్రకటించారు. డెమొక్రాటిక్ పార్టీ భవిష్యత్తును నిర్ణయించేది దాని నాయకత్వం కాదు, కార్మికవర్గమేనని బెర్నీశాండర్స్ మరోమారు గుర్తుచేస్తున్నారు. తన విజయాన్ని కారు చీకటిలో కాంతిరేఖగా మమ్దానీ అభివర్ణించడం సముచితం. రెండుపార్టీల మధ్యా పెద్ద తేడాలేకుండా ఘనీభవించిపోయిన అమెరికాలో సామాన్యుల సంక్షేమానికీ, శ్రేయస్సుకూ హామీపడుతున్న ఎజెండాతో కొత్త రాజకీయానికి మమ్దానీ తెరదీశారని చెప్పవచ్చు. వలసదారులను తరిమేస్తున్న రాజ్యంలో ఓ వలసదారుల సంతానం విజయం సాధించి ట్రంప్‌కు సవాల్ విసరడం సామాన్య విషయం కాదు.

# భౌతికశాస్త్రంలో తొలి భారతీయ నోబెల్ గ్రహీత

**నవంబర్ 7 సి.వి.రామన్ జయంతి సందర్భంగా**

అరకొర సదుపాయాలున్న రోజుల్లోనే భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి అందుకున్న తొలి భారతీయుడు. భారత ప్రభుత్వం నుండి ప్రతిష్టాత్మక 'భారతరత్న' అవార్డు పొందిన విజ్ఞాన కెరటం. భారతీయుల ఆధునిక శాస్త్రీయ ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసిన మహావ్యక్తి, భారతదేశంలో సైన్స్ అభివృద్ధికి పాటుపడ్డ మహనీయుడు. "విజ్ఞాన శాస్త్ర సారాంశం ప్రయోగశాలల పరికరాలతో వికసించదు, నిరంతర పరిశోధన, స్వతంత్రంగా ఆలోచించే ప్రవృత్తులే విజ్ఞానశాస్త్ర సాగరాన్ని మథించి వేస్తాయి" అని చెప్పిన ఆయన మరెవరో కాదు, సర్ సి.వి. రామన్.

రామన్ ఎఫెక్ట్ సిద్ధాంతానికి బీజం:
1921లో లండన్ నుండి తిరుగు ప్రయాణంలో ఓడలో ప్రయాణిస్తున్నప్పుడు ఆకాశం, సముద్రం నీరు రెండింటికీ నీలిరంగు ఉండటం ఆయనను ఆలోచింపచేసింది. సముద్ర జలంలోని అణువులు సూర్యకాంతిని వివిధ వర్ణాలుగా విడదీసి వెదజల్లుతాయి. నీలిరంగు కిరణాలు మాత్రం ఎక్కువ లోతుకు చొచ్చుకుపోయి ప్రతిఫలిస్తాయి. అందువల్ల సముద్రం నీలి రంగులో ఉంటుందని రామన్ వివరించారు.

సముద్రపు నీటి గుండా కాంతి ప్రవహించినప్పుడు కాంతి పరిక్షేపణం చెందడమే నీలి రంగుకు కారణమని తెలిపారు. ద్రవాలు, వాయువులు, పారదర్శక ఘనపదార్థాలు కాంతి పరిక్షేపణంపై విస్తృతంగా పరిశోధనలు చేశారు. కాంప్టన్ ఫలితం ఎక్స్ కిరణాల విషయంలో నిజమైనప్పుడు, అది కాంతి విషయంలోనూ నిజం కావాలి కదా అని ఆలోచించి పరిశోధనలు కొనసాగించారు. కోల్‌కతాలోని ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది కల్టివేషన్ ఆఫ్ సైన్స్ ప్రయోగశాలలో 1928 ఫిబ్రవరి 28 న "రామన్ ఎఫెక్ట్" అనే సిద్ధాంతాన్ని కనుగొన్నారు. ఇది స్పెక్ట్రోస్కోపీలో ఒక అద్భుతమైన దృగ్విషయం. ఈ ప్రయోగానికి అయిన ఖర్చు కేవలం 200 రూపాయలు మాత్రమే! ఈ ఆవిష్కరణకే ఆయనకు 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది. ప్రపంచ శాస్త్రవేత్తలంతా సి.వి. రామన్ గారిని ఘనంగా అభినందించారు.

రామన్ భారతీయ డ్రమ్స్‌లో విశిష్టతను కూడా అధ్యయనం చేశారు. తబలా, మృదంగం ధ్వనుల హార్మోనిక్ స్వభావం గురించి అతని విశ్లేషణలు ప్రారంభ శాస్త్రీయ అధ్యయనాలు. అతను పియానోఫోర్ట్ స్ట్రింగ్ కంపనాలపై విమర్శనాత్మక పరిశోధనను రాశారు, దీనిని కాఫ్‌మన్ సిద్ధాంతంగా పిలుస్తారు.

రామన్ ఎఫెక్ట్ అంటే ?
పారదర్శకంగా ఉన్న ఘన, ద్రవ లేదా వాయు మాధ్యమం గుండా కాంతిని ప్రసరింపచేసినప్పుడు అది తన తరంగదైర్ఘ్యాన్ని మార్చుకుంటుంది. రామన్ ఎఫెక్ట్ అనేది కాంతి కిరణాన్ని అణువుల ద్వారా మళ్లించినప్పుడు సంభవించే కాంతి తరంగదైర్ఘ్యంలో మార్పును సూచిస్తుంది. ఈ దృగ్విషయం కాంతి ఒక అణువును ఎదుర్కొన్నప్పుడు, దానిని వివిధ మార్గాల్లో చెల్లాచెదురు చేయవచ్చని తెలుపుతుంది.

**భారత ప్రథమ నోబెల్ పురస్కారం గ్రహీత అయి చంద్రశేఖర వెంకట రామన్ 07 నవంబర్ 1888న తమిళనాడులోని తిరుచిరాపల్లిలోని బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. విశాఖపట్నంలోని పాఠశాల విద్య, మద్రాసు యూనివర్సిటీలో బిఎస్సీ, ఎంఎస్సీ పూర్తి చేస్తూ బంగారు పతకాలు పొందారు. 1907-33 మధ్య "ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది కల్టివేషన్ ఆఫ్ సైన్స్" విభాగంలో భౌతికశాస్త్రంలో పరిశోధనలు చేశారు. 28 ఫిబ్రవరి 1928న కాంతి ధర్మాలను, స్కాటరింగ్ ఆఫ్ లైట్‌లో శాస్త్రవేత్త కె ఎస్ కృష్ణన్‌తో కలిసి రామన్ ఎఫెక్ట్ అనే దృగ్విషయాన్ని ప్రతిపాదించారు.**

అనువర్తనాలు:
రామన్ స్పెక్ట్రోస్కోపీ అనేది రామన్ ఎఫెక్ట్ ప్రధాన అనువర్తనం. ఇది ఒక కీలకమైన రోగ నిర్ధారణ సాధనం. ఇది ప్రోటీన్ నిర్మాణాన్ని అధ్యయనం చేయడంలోనూ, కణజాలం, కణాలలో జీవఅణువులను, శరీరంలోని ప్రాణాంతక కణజాలాన్ని కూడా గుర్తించడంలోనూ ఉపయోగపడుతుంది. వైద్య శాస్త్రంలో క్యాన్సర్ వ్యాధితో పాటుగా కరోనా వైరస్, హెపటైటిస్, డెంగ్యూ జ్వరం లాంటి వ్యాధులను నిర్ధారించడానికి రామన్ స్పెక్ట్రోస్కోపీ విస్తృతంగా ఉపయోగించే సాధనంగా మారింది. బయోమెడికల్ ఇంజనీరింగ్, లైఫ్ సైన్స్‌లో దాని రోగనిర్ధారణ సామర్థ్యం చాలా కీలకం. ఇది ఔషధాల తయారీలో తుది ఉత్పత్తి ధృవీకరణ, తయారీ ప్రక్రియ, నాణ్యత నియంత్రణలో ఉపయోగకరంగా ఉంటుంది. అలాగే శరీర కణాలలో ప్రోటీన్లు, లిపిడ్లు, న్యూక్లియిక్ ఆమ్లాల కంటెంట్‌ను పర్యవేక్షించడంలో సహాయపడుతుంది. ఈ నిర్దిష్ట సాంకేతికత ద్వారా ఆహార నాణ్యత, ఆహార ఉత్పత్తుల ప్రమాణీకరణను సులభంగా నిర్వహించవచ్చు. రసాయన సమ్మేళనాలను గుర్తించడానికి, పరమాణుబంధాలు, పరస్పర చర్యలను అర్థం చేసుకోవచ్చు. ఆహార పరిశ్రమలో నాణ్యత, భద్రతను నిర్ధారించవచ్చు. పర్యావరణ పరిరక్షణ ప్రయత్నాలకు సహాయపడుతూ, నీరు, గాలి, మట్టిలోని కాలుష్య కారకాలను గుర్తించి లెక్కించగలదు. నేరనిర్ధారణ విభాగంలో తుపాకీ కాల్పుల అవశేషాలు, ఫోర్జరీ పత్రాలను గుర్తించడంలోనూ, రిమోట్ సెన్సింగ్, గ్రహాల అన్వేషణలోనూ ఉదాహరణకు, అంగారక గ్రహంలోని ఖనిజాలను పసిగట్టడానికి రామన్ స్కాటరింగ్ ఉపయోగపడుతుంది.

సత్కారాలు:
1933లో బెంగుళూరుకు వెళ్లి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌కి (ఐఐఎస్సి) మొదటి భారతీయ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అదే సంవత్సరం ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌ని స్థాపించారు. రామన్ తన పూర్వ విద్యార్థి పంచాపకేశ కృష్ణమూర్తితో కలిసి 1943లో ట్రావెన్‌కోర్ కెమికల్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ కో లిమిటెడ్ అనే కంపెనీని ప్రారంభించారు. ఈ కంపెనీ భారతదేశంలోని మొట్టమొదటి సేంద్రీయ, అకర్బన రసాయన తయారీదారులలో ఒకటి. 1954 లో 'భారతరత్న' బిరుదు పొందారు. 1957 లో సోవియట్ యూనియన్ 'లెనిన్ శాంతి బహుమతి'తో సత్కరించింది. రామన్ 1948లో ఐఐఎస్సి నుండి పదవీ విరమణ చేసి, ఒక సంవత్సరం తర్వాత బెంగుళూరులో రామన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌ను స్థాపించారు. 21 నవంబర్ 1970 లో మరణించే వరకూ ఇక్కడే పనిచేసారు. విదేశాలలో ఎన్నో అవకాశాలున్నా వాటిని తిరస్కరించి మన దేశంలోనే అరకొర సదుపాయాలతో పరిశోధనలు చేసి సి.వి.రామన్ ఎన్నో విజయాలు సాధించారు. రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ జ్ఞాపకార్థం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటారు.



నోబెల్ బహుమతి ఇంకెంత దూరం?
భవిష్యత్తులో మన దేశంలో ఇలాంటి మేధావులను తయారుచేయాలంటే, విజ్ఞాన శాస్త్రంలో పరిశోధన సంస్థలను అధిక సంఖ్యలో స్థాపించి, మరిన్ని నిధులను ప్రభుత్వాలు కేటాయించాలి. కార్పొరేట్ పాఠశాలలు అవలంబించే మూసపోసిన పద్ధతులను విడనాడాలి. శాస్త్రీయ అనువర్తనాల ప్రాముఖ్యతను గుర్తించే విధంగా విద్యార్థులను తయారుచేయాలి. శాస్త్రీయ అభివృద్ధికి కొత్త సాంకేతికతలను జోడించి శాస్త్ర సాంకేతికతలను ప్రోత్సహించాలి. త్వరలోనే భౌతికశాస్త్రంలో మరో నోబెల్ బహుమతి మన భారతీయులకు వరిస్తుందని ఆశిద్దాం.

**డి జె మోహన రావు**
**8247045230**

# ఏమైంది...ఎలా జరిగింది

**- సుడిగాలి బీభత్సంపై కలెక్టర్ ఆరా**
**- బాధిత రైతాంగాన్ని ఆదుకుంటాం**
**- నివేదికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం**
**- ఘటనా ప్రాంతంలో ప్రత్యక్ష సాక్షులతో మాటామంతి**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ మహదేవపూర్ నవంబర్ 6, (నినాదం):**

ఇక్కడ ఏమైంది...ఎలా జరిగింది...ఎంత మేర నష్టం జరిగింది అంటూ సుడిగాలి బీభత్సంపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆరా తీశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్ల పలిమెల మండలంలోని లెంకల గడ్డ వద్ద మంగళవారం సాయంత్రం సుడిగాలులు బీభత్సం సృష్టించిన ప్రాంతాన్ని గురువారం ఆయన సందర్శించారు. సుడిగాలుల వల్ల జరిగిన నష్టాన్ని సర్వే చేసి వెంటనే నివేదికలు సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. సుడిగాలులు వీచిన సమయంలో పంటచెలల్లో ఉన్న రైతులతో మాట్లాడి సుడిగాలులు వచ్చిన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. సుడిగాలుల వల్ల నష్టపోయిన పంట చేను, అడవిలో పెరిగిన చెట్లను పరిశీలించి అటవీ శాఖ డీఎఫ్ఓ నవీన్ రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటాం...
సుడిగాలుల వల్ల నష్టపోయిన మిర్చి, పత్తి పంటచెల ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారులకు వెంటనే సర్వే చేసి నివేదికల అందించాలని ఆదేశించారు. పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వానికి నివేదికలు పంపి ఆదుకుంటామని స్పష్టం చేశారు.

ప్రత్యక్ష సాక్షులతో మాటామంతి...
సుడిగాలులు ఇచ్చిన సమయంలో పంటచేల్లలో ఉన్న రైతాంగంతో మాట్లాడుతూ సుడిగాలులో వచ్చిన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలో వచ్చిన సుడిగాలులతో తాము తీవ్రభయాందోళనలకు గురయ్యామని భారీ శబ్దంతో సుడిగాలి పంట చేల తో పాటు తమను సైతం ఈడ్చుకెళ్లి ఇబ్బందులకు గురి చేసిందని వారు జిల్లా కలెక్టర్ కు వివరించారు.

మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలు...
సుడిగాలులు వీచిన ప్రదేశాన్ని సందర్శించి వెంటనే వివరాలు తెలియచేయాలని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు అధికారులు నివేదికలు అందజేయగానే ప్రభుత్వానికి అందజేస్తామని ఆయన అన్నారు.



పోలీసుల అలసత్వం...
అటవీ ప్రాంతమైన పలమేల మండలం లెంకల గడ్డలో సుడిగాలులు వీచిన ప్రదేశాన్ని సందర్శించడానికి వచ్చిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు ముందస్తుగా భద్రతా చర్యలు చేపట్టాల్సిన పోలీసులు అలసత్వం ప్రదర్శించి పంటచేలాను పరిశీలించి వెనుదిరిగిన సమయంలో ఆయన భద్రత కోసం రావటం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేశారు. అటవీ ప్రాంతంలో జిల్లా కలెక్టర్ వస్తున్న పోలీసులు ప్రవర్తించిన తీరు పలువురుని ఆశ్చర్యానికి గురిచేసింది.

బుల్లెట్ బండి పై ప్రయాణం...
గోదావరి నది ఒడ్డున పంటచేలు ఉండటంతో కలెక్టర్ వాహనం వెళ్లడానికి రహదారి సరిగా లేకపోవడంతో బుల్లెట్ వాహనం ఎక్కి పంటచేలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి సునీల్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, తహసిల్దార్ అనిల్, ఎంపీడీవో సాయి పవన్ తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 38వరోజుకు చేరుకున్న అమెరికా షట్‌డౌన్

**సంక్షోభంలో లక్షలాది అమెరికలన్ జీవితాలు**
**40 విమానాశ్రయాల్లో 10 శాతం విమానాల రద్దు**

వాషింగ్టన్, :

అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేటితో 38వ రోజుకు చేరుకుంది. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగుతున్న షట్‌డౌన్‌గా ఇది చరిత్ర సృష్టించింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఈ షట్‌డౌన్ దేశంలోని పలు విమానాశ్రయాలపై తీవ్ర ప్రభావం పడిన విషయం తెలిసిందే. షట్‌డౌన్ సమయంలో ఎలాంటి జీతం లేకుండా పనిచేస్తున్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు, టీఎస్ఏ సిబ్బంది అనారోగ్య కారణాలతో విధులకు గైర్హాజర్ కావడంతో దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాలలో విమానాల రాకపోకలు ఆలస్యంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. విమాన సేవల్లో కోత విధించేందుకు సిద్ధమైంది. రద్దీ అత్యధికంగా ఉన్న 40 విమానాశ్రయాల్లో 10 శాతం విమానాలను రద్దు చేయనుంది. ఈ మేరకు ఆ దేశ రవాణా శాఖ మంత్రి సీన్ డఫీ ప్రకటించారు. ఈ మార్పులు శుక్రవారం నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపారు. పరిమిత సంఖ్యలో ఉన్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్‌పై ఒత్తిడి తగ్గించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. పరిస్థితి మరింత దిగజారితే అదనపు ఆంక్షలు ఉంటాయని మంత్రి వెల్లడిరచారు. సేనేట్‌లో రిపబ్లికన్లు ప్రవేశపెట్టిన ఫెడరల్ నిధులకు చెందిన బిల్లుకు ఆమోదం దక్కక పోవడంతో అక్టోబర్ 1న అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ షట్‌డౌన్ నేటితో 38వ రోజుకు చేరుకుంది. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగుతున్న షట్‌డౌన్‌గా ఇది చరిత్ర సృష్టించింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఆహార సహాయంతోపాటు సామాన్య ప్రజల నిత్య జీవితంలోని కీలక అంశాలకు సంబంధించిన కార్యక్రమాలకు ప్రభుత్వ నిధులు కోతపడగా విమాన ప్రయాణాలలో ఆలస్యాలు, జీతం లేకుండా వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తుండడంతో ప్రజల జీవితాలపై ఈ షట్‌డౌన్ తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇప్పటికీ ఇది ముగిసే అవకాశాలు కనిపించడం లేదు. ఈ షట్‌డౌన్ కారణంగా అగ్రరాజ్యంలో ఆర్థిక సంక్షోభం తలెత్తింది. అక్టోబర్ 1 నుంచి ఇప్పటి వరకూ దాదాపు 7 బిలియన్ డాలర్లకుపైనే అంటే రూ. 62,195 కోట్లు నష్టం వాటిల్లింది. షట్‌డౌన్ ఎత్తివేసి పూర్వ పరిస్థితులు ఏర్పడినా అది తిరిగి పొందలేని నష్టమని నిష్పక్షపాతంగా పనిచేసే కాంగ్రెస్ బ్జడెట్ ఆఫీస్ కొత్త నివేదిక తెలిపింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే కాలానికి మరింత నష్టం ఏర్పడుతుందని పేర్కొంది. ఆహార సహాయంతోపాటు సామాన్య ప్రజల నిత్య జీవితంలోని కీలక అంశాలకు సంబంధించిన కార్యక్రమాలకు ప్రభుత్వ నిధులు కోతపడగా విమాన ప్రయాణాలలో ఆలస్యాలు, జీతం లేకుండా వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తుండడంతో ప్రజల జీవితాలపై ఈ షట్‌డౌన్ తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇప్పటికీ ఇది ముగిసే అవకాశాలు కనిపించడం లేదు. సెప్టెంబర్ 30 తర్వాత ప్రభుత్వ బడ్జెట్‌కు అమెరికన్ పార్లమెంట్ ఆమోదం తెలియచేయకపోవడంతో ప్రభుత్వ వ్యవస్థలన్నీ స్తంభించిపోయాయి. సంక్షేమ కార్యక్రమాలకు తీవ్ర నిధుల కొరత ఏర్పడిరది.

# అఫ్ఘాన్‌తో చర్చలకు ముందే పాక్ బెదిరింపులు

**చర్చలు ఫలించకుంటే యుద్ధం తప్పదన్న ఖవాజా ఆసిఫ్**

ఇస్లామాబాద్ :
ఉద్రిక్తతలను పరిష్కరించుకునేందుకు గురువారం పాకిస్థాన్‌` అఫ్గానిస్థాన్ దేశాల మధ్య కీలకమైన శాంతి చర్చలు ప్రారంభం కానున్ననేపథ్యంలో చర్చల ప్రారంభానికి ముందే పాకిస్థాన్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. నేటి చర్చలు ఫలించకపోతే తాలిబన్ల తో యుద్ధానికి వెళ్లాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. శాంతిచర్చలు విఫలమైతే ఇరుదేశాల మధ్య పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతాయన్నారు. మిలిటెంట్లకు కాబూల్ ఆశ్రయం కల్పిస్తోందని, సీమాంతర దాడులను ప్రోత్సహిస్తోందని పాక్ మంత్రి దుయ్యబట్టారు. అయితే ఖవాజా వ్యాఖ్యలను అఫ్గాన్ తీవ్రంగా ఖండిరచింది. సామాన్యులను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ డ్రోన్ దాడులకు పాల్పడుతోందని మండిపడిరది. కాగా టర్కీలోని ఇస్తాంబుల్ వేదికగా అఫ్గాన్‌`పాక్ మధ్య మూడోవిడత శాంతి చర్చలు జరగనున్నాయి. దీనికి ఖతార్, టర్కీ మధ్యవర్తిత్వం వహిస్తున్నాయి. అంతకుముందు దోహా, ఇస్తాంబుల్‌లో రెండు విడతల్లో జరిగిన శాంతి చర్చల్లో ఎలాంటి ఒప్పందాలు జరగలేదు. అఎ గాన్ భూభాగాన్ని ఉపయోగించుకుంటున్న తెహ్రీక్‌`ఇ`తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులు.. పాక్ ఖైబర్ పఖ్తుంఖ్వాలోని ఓరక్‌జాయ్ జిల్లాలో ఇటీవల దాడులు చేశారు. ఈ దాడుల్లో లెఫ్టినెంట్ కల్నల్, మేజర్ సహా 11 మంది సైనికులు మరణించారు. ఈ నేపథ్యంలోనే అఫ్గాన్ రాజధాని కాబుల్‌లో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. ఈ పేలుళ్లకు పాకిస్థాన్ కారణమని తాలిబన్ ప్రభుత్వం ఆరోపించింది. ఈ క్రమంలోనే తాలిబన్ సైన్యం పాకిస్థాన్‌పై దాడులకు దిగింది. దాంతో పాకిస్థాన్ ఎదురుదాడులు జరిపింది. ఈ ఘర్షణల్లో ఇరువైపులా భారీ ప్రాణనష్టం జరిగింది. అప్పటి నుంచి ఇరుదేశాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.

## రాత్రి పూట త్వరగా
# భోజనం చేయాలి

పూర్వం ప్రజలు రోజూ శారీరక శ్రమ చేసే వారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను కలిగి ఉండేవారు. రోజూ బలవర్ధకమైన ఆహారం తినేవారు. అంతేకాదు రాత్రి పూట త్వరగా భోజనం చేసేవారు. త్వరగా నిద్రించేవారు. ఉదయం త్వరగా నిద్రలేచేవారు. ఇలా అన్ని రకాలుగా వారు ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించేవారు. కనుకనే ఎన్నో ఏళ్ల పాటు వారు ఆరోగ్యంగా జీవించగలిగారు. అయితే అప్పట్లో ప్రజలు అంత ఆరోగ్యంగా ఉండడానికి కారణం పౌష్టికాహారం తీసుకోవడం మాత్రమే కాకుండా రాత్రి పూట త్వరగా భోజనం చేయడమే అని చెప్పవచ్చు. సైంటిస్టులు ఈ విషయంపై అధ్యయనాలు కూడా చేపట్టి వాస్తవమే అని తేల్చారు. ఈ క్రమంలోనే రాత్రి పూట త్వరగా భోజనం చేయాలని, దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని సూచిస్తున్నారు.



**బరువు తగ్గేందుకు..**
రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల అనేక వ్యాధులు, అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. భోజనాన్ని కనీసం రాత్రి 7.30 గంటల లోపు ముగించాల్సి ఉంటుంది. రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా రాత్రి పూట త్వరగా భోజనం చేయాలి. దీని వల్ల మనం తిన్న ఆహారం నుంచి వచ్చే శక్తిని ఖర్చు పెట్టేందుకు శరీరానికి తగిన సమయం లభిస్తుంది. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలని చూస్తున్నవారు తప్పనిసరిగా ఈ సూచనను పాటించాల్సి ఉంటుంది. రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల శరీరంలో కొవ్వు అధికంగా చేరకుండా చూసుకోవచ్చని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. దీని వల్ల ఊబకాయం బారిన పడకుండా ఉంటారు.

**క్యాన్సర్ రాకుండా..**
రాత్రి పూట త్వరగా భోజనం చేయడం వల్ల క్యాన్సర్ రాకుండా చూసుకోవచ్చని సైంటిస్టులు చెబుతున్నారు. రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే క్యాన్సర్లు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని అంటున్నారు. త్వరగా భోజనం ముగించే పురుషులకు 26 శాతం వరకు క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది. అదే స్త్రీలకు అయితే 16 శాతం వరకు క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుంది. రాత్రి త్వరగా భోజనం చేసి త్వరగా నిద్రించడం వల్ల ఉదయం త్వరగా నిద్రలేస్తారు. దీని వల్ల నిద్రలేమి ఉండదు. పైగా ఉదయం నిద్ర లేచిన వెంటనే యాక్టివ్‌గా ఉన్నట్లు ఫీలవుతారు. శరీరానికి శక్తి లభించినట్లు ఉత్సాహం వస్తుంది. రోజంతా శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఉత్సాహంగా ఉంటారు. బద్దకం పోతుంది.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**
రాత్రి పూట త్వరగా భోజనం చేస్తే జీర్ణ వ్యవస్థకు కావల్సినంత విశ్రాంతి లభిస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయగలుగుతుంది. జీర్ణ వ్యవస్థలో ఉండే అవయవాలు సులభంగా మరమ్మత్తులకు గురవుతాయి. దీని వల్ల జీర్ణ సమస్యలు తగ్గిపోతాయి. ముఖ్యంగా గ్యాస్, అసిడిటీ, మలబద్దకం, అజీర్తి తగ్గుతాయి. అలాగే రాత్రి త్వరగా భోజనం చేస్తే నిద్రించే సమయానికి ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట భోజనానికి, నిద్రకు మధ్య కనీసం 3 గంటల వ్యవధి ఉండాలని వైద్యులు చెబుతుంటారు. కనుక త్వరగా భోజనం చేయడం వల్ల నిద్రకు భంగం కలగదు. పైగా మరుసటి రోజు ఉదయం కూడా త్వరగా నిద్రలేస్తారు. ఇలా ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుంది. ఇక రాత్రి పూట త్వరగా భోజనం చేసేవారికి గుండె జబ్బులు వచ్చే అవకాశాలు సైతం చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. కనుక రాత్రి పూట త్వరగా భోజనం చేస్తుంటే ఎన్నో లాభాలను పొందవచ్చు.

అవని

# తరచూ ఫుట్ మసాజ్
## ఎన్ని అద్భుతమైన లాభాలు కలుగుతాయో తెలుసా..?

ఆయుర్వేదంలో బాడీ మసాజ్‌కు ఎంతో ప్రాధాన్యతను కల్పించారన్న విషయం అందరికీ తెలిసిందే. ఆయుర్వేదంలో పలు రకాల చికిత్సా పద్ధతుల్లో భాగంగా బాడీ మసాజ్ కూడా చేస్తారు. ఇందుకు గాను పలు రకాల నూనెలను పలు ఔషధాలతో కలిపి ఉపయోగిస్తారు. తరువాత స్టీమ్ బాత్ లేదా స్నానం చేయాల్సి ఉంటుంది. ఇలా ఆయుర్వేదంలో కొన్ని రకాల చికిత్సల్లో పద్ధతులను అనుసరిస్తారు. దీని వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయి. వారంలో కనీసం ఒకసారి అయినా సరే ఇలా బాడీ మసాజ్ చేసుకుని స్నానం చేయాలని ఆయుర్వేదం చెబుతోంది. అందుకనే చాలా మంది సెలబ్రిటీలు కూడా ఇలా తరచూ పాటిస్తుంటారు. అయితే బాడీ మసాజ్ మాత్రమే కాకుండా ఆయుర్వేదంలో ఫుట్ మసాజ్.. అంటే పాదాల మసాజ్‌కు కూడా అధిక ప్రాధాన్యతను కల్పించారు. దీని వల్ల కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేదం చెబుతోంది.

**మానసిక సమస్యలకు..**
మన శరీరంలో భిన్న అవయవాలకు మసాజ్ చేస్తే భిన్న రకాల లాభాలు కలుగుతాయి. అయితే దాదాపు అన్ని అవయవాలను కలిపే నాడులు మాత్రం పాదాలకు అనుసంధానమై ఉంటాయి. అందువల్ల పాదాలకు మసాజ్ చేస్తే అనేక అవయవాలు, కణాలు ఉత్తేజితం చెందుతాయి. దీంతో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుకనే ఫుట్ మసాజ్‌కు అంతటి ప్రాధాన్యత ఏర్పడింది. ఫుట్ మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మైండ్ రిలాక్స్ అవుతుంది. దీంతో రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న



వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. మానసిక సమస్యలు ఉన్నవారికి, మానసిక ఆరోగ్యం సరిగ్గా లేని వారికి ఫుట్ మసాజ్ ఎంతో దోహదం చేస్తుంది. దీని వల్ల ఆయా సమస్యల నుంచి సులభంగా బయట పడవచ్చు.

**స్త్రీల ఆరోగ్యానికి..**
ఫుట్ మసాజ్ వల్ల శరీరంలోని అనేక నాడులు యాక్టివేట్ అవుతాయి. దీంతో శరీరానికి ఉత్తేజం లభిస్తుంది. ఉత్సాహంగా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. నీరసం, అలసట తగ్గుతాయి. బద్దకం పోతుంది. ఇక ఫుట్ మసాజ్ వల్ల మహిళలకు ఎంతో మేలు జరుగుతుంది. నాడులు రిలాక్స్ అవుతాయి. హార్మోన్ల పనితీరు మెరుగు పడుతుంది. దీని వల్ల నెలసరి సక్రమంగా వస్తుంది. రుతు సమస్యలు తొలగిపోతాయి. అధిక రక్తస్రావం ఉండదు. మెనోపాజ్ దశలో ఉండే మహిళలు చికాకు, ఆందోళనను తగ్గించుకోవచ్చు. శరీరం అసౌకర్యంగా ఉందన్న భావన తొలగిపోతుంది. గర్భిణీలకు ఫుట్ మసాజ్ వల్ల ఎంతో మేలు జరుగుతుంది. పాదాల వాపులను తగ్గించుకోవచ్చు. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. సుఖ ప్రసవం అయ్యేందుకు వీలు కలుగుతుంది. పాదాల్లో నీరు తగ్గి వ్యాధులు రాకుండా ఉంటాయి.



## శరీరంలో కఫం అధికంగా చేరి
# అవస్థలు పడుతున్నారా..?


**వాతావరణం చల్లగా ఉన్నప్పుడు లేదా సీజన్ మారినప్పుడు, చల్లని ఆహారాలను తీసుకున్నప్పుడు శరీరంలో సహజంగానే కఫం చేరుతుంది. దీన్నే శ్లేష్మం అని కూడా అంటారు. సాధారణంగా చాలా మంది తరచూ చల్లని ద్రవాలను తాగుతుంటారు. దీని వల్ల కఫం అధిక మొత్తంలో తయారవుతుంది. ఇది ఇబ్బందులకు గురి చేస్తుంది. శరీరంలో కఫం అధికంగా చేరడం వల్ల ముక్కు దిబ్బడ తోపాటు దగ్గు, జలుబు వస్తాయి. కొందరికి జ్వరం వస్తుంది. చిన్నారులకు అయితే కఫం తరచూ వస్తుంది. కొన్ని రకాల మందులను వాడడం వల్ల కూడా ఈ సమస్య ఉంటుంది. కొందరికి కఫం శరీరంలో ఎల్లప్పుడూ ఉంటుంది. దీంతో వారు దగ్గుతూ ఉంటారు. లేదా తరచూ జలుబు చేస్తుంటుంది. అయితే శరీరంలో కఫం అధికంగా ఉన్నవారు పలు చిట్కాలను పాటిస్తుంటే ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు. దీంతో శ్వాసకోశ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది.**

**హెర్బల్ టీలు, సూప్‌లు..**
శరీరంలో కఫం అధికంగా ఉన్నవారు రోజూ గోరు వెచ్చని నీళ్లను తాగుతుండాలి. అల్లం, కమోమిల్, పెప్పర్‌మింట్ వంటి హెర్బల్ టీలను సేవిస్తున్నా ఫలితం ఉంటుంది. గోరు వెచ్చని నీటిలో నిమ్మరసం కలిపి తరచూ తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. వీటి వల్ల శరీరంలో కఫం కరిగిపోతుంది. అలాగే చికెన్ సూప్ లేదా కూరగాయల సూప్‌ను తాగుతుండాలి. వీటిల్లో ఉండే ఎలక్ట్రోలైట్స్ వల్ల కఫం కరుగుతుంది. అలాగే కఫాన్ని కరిగించడంలో అల్లం కూడా మేలు చేస్తుంది. ఇందులో యాంటీ హిస్టామైన్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి అధికంగా ఉన్న కఫాన్ని బయటకు పంపించడంలో సహాయం చేస్తాయి. అలాగే ఉల్లిపాయలు, వెల్లుల్లి కూడా ఈ సమస్యను తగ్గిస్తాయి. రోజూ ఉదయాన్నే రెండు పచ్చి వెల్లుల్లి రెబ్బలను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

**ఉల్లి, వెల్లుల్లి, పసుపు..**
రోజూ ఆహారంలో పచ్చి ఉల్లిపాయలను తింటున్నా మేలు జరుగుతుంది. వెల్లుల్లి, ఉల్లిపాయల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. దీని వల్ల శరీరంలో అధికంగా కఫం ఉత్పత్తి కాకుండా అడ్డుకోవచ్చు. అలాగే మన వంట ఇంట్లో ఉండే పసుపు కూడా ఈ సమస్య నుంచి మనల్ని బయట పడేలా చేస్తుంది. పసుపులోనూ శక్తివంతమైన యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి ఊపిరితిత్తుల వాపులను తగ్గిస్తాయి. దీంతో శ్వాసకోశ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. పాలలో పసుపు కలుపుకుని రాత్రి పూట తాగుతుంటే ఉపయోగం ఉంటుంది. పసుపును గోరు వెచ్చని నీటిలో వేసి కలిపి కూడా తాగవచ్చు. అలాగే తరచూ కారం తినే వారిలోనూ కఫం చేరదు. ఎండు మిర్చి లేదా ఎండు కారం తింటే క్యాప్సెయిసిన్ అనే సమ్మేళనం అధికంగా లభిస్తుంది. ఇది శరీరంలోని కఫాన్ని కరిగిస్తుంది. శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులను తొలగిస్తుంది. దీంతో శ్వాసకోశ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.

**ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు..**
ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉండే ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. చేపలు, అవిసె గింజలు, చియా విత్తనాలు, వాల్ నట్స్, అవకాడోలను తింటుంటే ఉపయోగం ఉంటుంది. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శ్వాసనాళాల వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల కఫం కరిగిపోతుంది. శ్వాస సరిగ్గా లభిస్తుంది. ముక్కు దిబ్బడ, జలుబు నుంచి సైతం ఉపశమనం పొందవచ్చు. అలాగే అధిక కఫం ఉన్నవారు తరచూ పైనాపిల్‌ను తింటుంటే ఉపయోగం ఉంటుంది. ఇందులో ఉండే బ్రొమెలెయిన్ అనే ఎంజైమ్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. ఇది మ్యుకోలైటిక్‌గా కూడా పనిచేస్తుంది. కనుక పైనాపిల్‌ను తింటుంటే కఫాన్ని కరిగించుకోవచ్చు. ఇలా ఆయా చిట్కాలను పాటిస్తూ ఆహారాలను తీసుకుంటుంటే శరీరంలోని అధిక కఫాన్ని కరిగించుకుని శ్వాసకోశ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

మార్కెట్




# ఇక జాబ్‌లెస్ ఫ్యూచరే!
### ఉద్యోగిపై ఆటోమేషన్ పిడుగుమధ్యతరగతి వర్గాలకు కష్టాలే నిపుణుల హెచ్చరిక

దేశంలో ముమ్ముందు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అంతంతమాత్రంగానే ఉంటాయని మెర్సెల్లస్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ వ్యవస్థాపకుడు, ఆ కంపెనీ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ సౌరభ్ ముఖర్జియా హెచ్చరించారు. 'ఉద్యోగాల వృద్ధి ఆగిపోయింది' అంటూ ఇటీవలి ఓ పాడ్‌కాస్ట్‌లో సంచలన వ్యాఖ్యలు చేయడం గమనార్హం. నిజానికి హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, టైటాన్, ఏషియన్ పెయింట్స్ వంటి భారీ సంస్థలు వ్యాపార విస్తరణలో ఉన్నాయని, సహజంగా ఇలాంటప్పుడు ఉద్యోగావకాశాలు పెరగాలని, అయితే ఆటోమేషన్, వ్యయ నియంత్రణ కారణంగా పెద్దగా ఉద్యోగాలు వచ్చే వీల్లేదని అన్నారు
ఏటా 80 లక్షల గ్రాడ్యుయేట్లు.. ఏటా దేశంలో కొత్తగా 80 లక్షల గ్రాడ్యుయేట్లు ఉద్యోగాల కోసం అన్వేషణ మొదలు పెడుతున్నారని, కానీ వారి కలలకు, ఉన్న అవకాశాలకూ పొంతనే లేకుండా పోతున్నదని సౌరభ్ తెలిపారు. దీంతో కొన్నేండ్లలో దేశ యువత, ముఖ్యంగా మధ్యతరగతివారు ఉద్యోగాల్లేని ప్రపంచాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే సంప్రదాయ ఉద్యోగాల స్థానంలో యాంత్రిక సామర్థ్యాలు వచ్చాయని, ముమ్ముందు ఈ ధోరణి పెరిగి అంతటా మానవ వనరుల వినియోగం తగ్గిపోవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో మనుషుల ద్వారా నడిచిన వ్యవస్థలన్నీ ఇప్పుడు సాంకేతికత ఆధారంగా నడుస్తున్నాయని గుర్తుచేశారు. మారుతున్న మార్కెట్ ముఖచిత్రం, అవసరాలు కూడా కంపెనీలను టెక్నాలజీపై ఎక్కువ ఆధారపడేలా చేస్తున్నాయని, దీనివల్ల ఉద్యోగులకు ముప్పేనని హెచ్చరించారు. ప్రస్తుతం చాలా రంగాల్లో గిగ్ వర్కర్లు వచ్చేశారని, ఇది కూడా జాబ్‌లెస్ ఫ్యూచర్‌కు నిదర్శనమేనన్నారు. మొత్తానికి భావితరాలను చిన్నప్పట్నుంచే మారుతున్న పరిస్థితులకు తగ్గట్టుగా సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు.

## పసిడి బాండ్లపై
# గ్రాముకు రూ.9 వేలు లాభం!




లోహం రూపంలో బంగారం కొనుగోలు చేసేవారిని దృష్టిలో పెట్టుకొని తీసుకొచ్చిన సార్వభౌమ పసిడి బాండ్లు మదుపర్లకు కనకవర్షం కురిపిస్తున్నాయి. 8 ఏళ్ల కాలవ్యవధితో జారీ చేసిన ఈ బాండ్లలో పెట్టు బడి పెట్టిన వారికి తాజాగా 316 శాతం ప్రతిఫలం లభించింది. గ్రాముకు రూ.9,121 చొప్పున లాభం వచ్చింది. ఇటీవల బంగారం ధర అమాంతం పెరిగిన వేళ.. అప్పట్లో ఈ బాండ్లలో పెట్టుబడిన పెట్టిన వారికి భారీ స్థాయిలో ప్రతిఫలం లభిస్తోంది. 2017 నవంబర్ 6న జారీ చేసిన పసిడి బాండ్లకు సంబంధించిన రిడెంప్షన్ తేదీని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా ప్రకటించింది. 2017-18 సిరీస్- బాండ్లకు సంబంధించి గ్రాము పసిడి ధర అప్పట్లో రూ.2,895గా నిర్ణయించారు. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసినవారికి మరో రూ.50 డిస్కౌంట్ కూడా ఇచ్చారు. ఈ బాండ్ల కాలపరిమితి 8 ఏళ్లు పూర్తికావడంతో తాజాగా మెచ్యూరిటీకి వచ్చాయి. 999 స్వచ్ఛత కలిగిన బంగారం గ్రాము ధరను రూ.12,066గా ఆర్‌బీఐ నిర్ణయించింది. ఈ మొత్తం నుంచి కొనుగోలు ధరను మినహాయిస్తే ఒక్కో గ్రాముపై రూ.9,121 ప్రతిఫలం వచ్చింది. దీన్ని శాతాల్లో లెక్కిస్తే 316 శాతం అవుతుంది. దీనికి ఏటా చెల్లించే 2.5 శాతం వడ్డీ అదనం. 'బంగారం' కొంటూనే ఉన్నాయ్.. సెప్టెంబరులో కేంద్ర బ్యాంకుల చేతికి 39 టన్నులు దేశంలో భౌతిక బంగారం కొనుగోళ్లను తగ్గించాలన్న ఉద్దేశంతో 2015 నవంబర్‌లో ఆర్‌బీఐ ఈ పథకం తీసుకొచ్చింది. వీటి కాలపరిమితి 8 ఏళు. గ్రాము ధర నిర్ణయించేందుకు రిడెంప్షన్‌కు ముందు వారం చివరి మూడు రోజుల ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్ నిర్ణయించిన సగటు ధరను పరిగణనలోకి తీసుకుంటారు. అలా గ్రాము ధరను రూ.12,066గా నిర్ణయించారు. ఈ బాండ్లపై వచ్చిన ప్రతిఫలానికి ఒక్క రూపాయి కూడా పన్ను చెల్లించక్కర్లేదు. అయితే, ఈ పథకం వల్ల ఖజానాపై భారం పడటంతో బాండ్ల జారీని ప్రభుత్వం నిలిపివేసింది.

# జీసీసీలు ఎక్కడున్నా
# నాయకత్వ స్థానాలు హైదరాబాద్, బెంగళూరుల్లోనే

మనదేశంలో ఏర్పాటవుతున్న జీసీసీ (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్)లకు సంబంధించి నాయకత్వ స్థానాలు హైదరాబాద్, బెంగళూరుల్లోనే అధికంగా ఉంటున్నాయి. దాదాపు 70% నాయకత్వ స్థానాలు ఈ రెండు నగరాల్లోనే కేంద్రీకృతం అవుతున్నట్లు 'క్వెస్‌కార్ప్ ఇండియాస్ జీసీసీ- ఐటీ టాలెంట్ ట్రెండ్స్, 2025' నివేదిక వెల్లడించింది. ప్రతి 10 జీసీసీ నాయకత్వ స్థానాల్లో 7 స్థానాలు హైదరాబాద్, బెంగళూరు నగరాల్లో ఉంటున్నట్లు పేర్కొంది. అంతర్జాతీయ, దేశీయ కంపెనీలు వివిధ నగరాల్లో జీసీసీలను నెలకొల్పుతున్నాయి. వీటి విభాగాలకు నేతృత్వం వహించేవారు హైదరాబాద్, బెంగళూరుల్లో ఎక్కువగా ఉంటున్నారని నివేదిక విశ్లేషించింది. ఈ నివేదిక ప్రకారం హైదరాబాద్‌లో ఈ నియామకాల్లో వృద్ధి అత్యధికంగా 42 శాతంగా ఉంది. వీరికి వేతనాలు కూడా 6-8% ఎక్కువగా లభిస్తున్నాయి. బెంగళూరులో జీసీసీలకు అవసరమైన మానవ వనరుల లభ్యత అధికంగా ఉంది. ఫైనాన్స్, రిస్క్ మేనేజ్‌మెంట్ విభాగాలకు చెందిన వారిని చెన్నై బాగా ఆకర్షిస్తోంది. అనలిటిక్స్, క్వాలిటీ అస్యూరెన్స్ విభాగాల్లో పుణె ఆకర్షణీయంగా ఉంది. ద్వితీయ శ్రేణి నగరాల్లో కోచి, కోయంబత్తూరు, అహ్మదాబాద్ క్రియాశీలకంగా ఉన్నాయి. 'జనరేటివ్ ఏఐ, ఎల్‌ఎల్‌ఎం ఇంజినీరింగ్, ఫిన్‌ఆప్స్, జీరో ట్రస్ట్ సెక్యూరిటీ, కుబెర్నెట్స్, టెర్రాఫామ్ స్కిల్స్' విభాగాల్లో నిపుణుల కొరత



తీవ్రంగా ఉన్నట్లు ఈ నివేదిక వెల్లడించింది. ఈ కొత్త సాంకేతికతలకు సంబంధించి హైదరాబాద్, బెంగళూరు నగరాల్లో ఎన్నో ఉద్యోగాలు వస్తున్నాయని, కానీ నిపుణుల లభ్యత తగినంతగా లేదని వివరించింది.

## నష్టాల్లో ముగిసిన
# స్టాక్ మార్కెట్ సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. తర్వాత నష్టాల బాటపట్టాయి. ముఖ్యంగా మెటల్, పవర్, రియాల్టీ, మీడియా రంగాల్లో అమ్మకాల కారణంగా సూచీలు ఒత్తిడి ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ 140 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 87 పాయింట్ల మేర క్షీణించింది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 63 డాలర్ల వద్ద కొనసాగతుండగా.. బంగారం ఔన్సు మళ్లీ 4వేల డాలర్ల మార్కు ఎగువన ట్రేడవుతోంది. ఈ ఉదయం సూచీ 83,516.69 పాయింట్ల (క్రితం ముగింపు 83,459.15) వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 83,237.65 - 83,846.35 మధ్య కదలాడిన సూచీ.. చివరకు 148.14 పాయింట్లు నష్టపోయి 83,311.01 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 87.95 పాయింట్లు నష్టపోయి 25,509.70 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.61గా ఉంది. సెన్సెక్స్ 30లో పవర్‌గ్రిడ్, ఎటెర్నల్, బీఈఎల్, బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఏషియన్ పెయింట్స్, రిలయన్స్, మహీంద్రా మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, టీసీఎస్, మారుతీ షేర్లు లాభపడ్డాయి.

## అనిల్ అంబానీకి మరోసారి ఈడీ సమన్లు



రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నుంచి మరోసారి సమన్లు జారీ అయ్యాయి. బ్యాంకు మో సం కేసు, మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ విచారించనుంది. నవంబర్ 14న విచారణకు గాను తమ కార్యాలయా నికి హాజరుకావాలని ఆదేశించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి రుణం ఎగవేత, ఆ నిధుల తరలింపునకు సంబంధించిన మనీలాండరింగ్ ఆరోపణలపై ప్రశ్నించనుంది. రూ.17వేల కోట్ల రుణ మోసాలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అనిల్ అంబానీని ఆగస్టులో ఈడీ విచారించింది. రిలయన్స్ ఇన్ ఫ్రా సహా అనిల్ అంబానీకి చెందిన పలు కంపెనీలు రూ.17,000 కోట్లకు పైగా నిధులను అక్రమంగా తరలించి నట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈడీ ఈ చర్యలు చేపట్టిం ది. మరోవైపు మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా ఇటీవల గ్రూప్ కంపెనీలకు చెందిన రూ.7,500 కోట్లను ఈడీ అటాచ్ చేసిన వేళ.. మరోసారి సమన్లు జారీ చేసింది.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

ఉమ్మడి రంగారెడ్డి-హైదరాబాద్-మెదక్

శుక్రవారం, తెలంగాణ
07 నవంబర్ 2025
ninadam.in

## చింతల్ డివిజన్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నాం

### మహ్మద్ రఫీ



**కుత్బుల్లాపూర్, నవంబర్ 6 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లో రూ 60 లక్షలతో చేపట్టిన సి సి రోడ్డు పనులను స్థానిక నాయకులతో కలిసి మహ్మద్ రఫీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పనులను ఎలాంటి నాణ్యత లోపం లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని అధికారులు గుత్తేదారుకు సూచించారు. అంబేద్కర్ విగ్రహం నుండి పోచమ్మ గుడి వైపు నీటి ప్రవాహం వచ్చే విదంగా లెవెల్ చూసుకోవాలని కోరారు. డ్రైనేజీ మాన్ హెూల్ ల్లో సిమెంట్ వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాలె యాదయ్యపై విమర్శలు మానుకోవాలి



**వికారాబాద్, నవంబర్ 6(నినాదం):** చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య పై కొందరు చేస్తున్న ఆరోపణలు విడ్డూరంగా ఉంటున్నాయని ఏ ఎం సి డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం జిల్లా పరోధిలోని నవాబుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారం లో ఉన్న పార్టీ నాయకులు కూడ అభివృద్ధి కోసం నిరసనలు చేయడం విడ్డూరమన్నారు. ప్రతిదానికి ఎమ్మెల్యే ను టార్గెట్ చేస్తూ గొప్పలకు పోతున్న తీరు హాస్యాస్పదంగా మారిందని అన్నారు. ఎమ్మెల్యే సౌమ్యులు కావడంతో ఆయనపై గల్లీ లీడరు కూడ మాట్లాడుతున్నాడని వారన్నారు. ఇదే విధానం మరో ఉన్నత సామాజిక వర్గం ఎమ్మెల్యే జోలికి వెళ్ళరని అన్నారు. అభివృద్ధి కోసం హర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు. నిత్యం పనులకోసం విరామం లేకుండా కార్యాలయాల చుట్టు తిరుగుతూ పనిచేస్తున్న ఆయనపై కుట్రపూరితంగా అబాసుపాలు చేస్తున్నారని అన్నారు. మీర్జాగూడ బస్సు ప్రమాద ఘటన పై ముందుగా స్పందించి క్షతగాత్రులను ఆసుపత్రులకు పంపించే వరకు ఉండి ఇతర కార్యక్రమంలో పాల్గొన్న విషయాన్ని కూడ అపహాస్యం చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఈ సమావేశంలో డైరెకర్లు లింగం, ఖదీర్, సీనియర్ నాయకుడు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం



**అల్వాల్, నవంబర్6(నినాదం):** జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవనున్నట్లు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంపరిధిలోని శ్రీనగర్ కాలనీలో మైనంపల్లి హనుమంతరావుకాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జితేంద్రనాథ్, ప్రేమ్ కుమార్, నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరునట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం. రెండు లక్షల రూపాయల రుణమాఫీ. వైట్ రేషన్ కార్డులు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు డబుల్ బెడ్ రూములు 10 లక్షల రూపాయల వరకు ఉచిత ఆరోగ్యశ్రీ వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్ రెడ్డి, లక్ష్మీ కాంత్ రెడ్డి, నాగేశ్వరరావు, కృష్ణ గౌడ్, మహిళా కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్లను పునర్నిర్మించాలి

### మీర్జాగూడ దుర్ఘటన మృతులకు శ్రద్ధాంజలి

### వికారాబాద్‌లో నిరసన ర్యాలీ






**వికారాబాద్, నవంబర్ 6(నినాదం ):** ఈనెల మూడున రంగారెడ్డి జిల్లా మీర్జాగూడ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం ముమ్మాటికి రోడ్డు బాగులేకపోవడంతోనే జరిగిందని భావించిన తరుణంలో సకలజనుల ఆధ్వర్యంలో గురువారం వికారాబాద్ పట్టణంతో పాటు ఆయా మండలాల్లో రోడ్డు ప్రమాదం మృతులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ కళాశాల విద్యార్థుల భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. పాడైన రోడ్ల ద్వారానే ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయని పునర్నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, వైద్యులు, ఉపాధ్యాయ సంఘాలు , పెదింటి శ్రీకాంత్, ప్రవీణ్ రెడ్డి, డాక్టర్ శ్రీకాంత్ ఐ ఎం ఓ జనరల్ సెక్రటరీ, సంయుక్తంగా భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని సినిమాక్స్ నుండి ఎన్ టిఆర్ చౌరస్తా వరకు సాగిన ఈ ర్యాలీలో పాల్గొన్న ప్రజలు ప్రమాద రహిత రహదారులు కావాలి ప్రాణాలకు విలువ ఇవ్వాలంటూ నినాదాలతో జిల్లా అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు ప్రతిరోజూ రోడ్లపై రాకపోకలు సాగిస్తున్న నాయకులు, అధికారులు స్పందించక పోవడం సిగ్గుచేటని నిరసనకారులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్ల పునర్నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించకపోతే, పెద్ద స్థాయిలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ప్రమాదాలకు భాద్యత వహిస్తూ రాష్ట్ర రవాణా మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో జవాబుదారీతనాన్ని తీసుకురావాలంటే ప్రతిరోజు లక్షలమంది రోడ్డు ప్రయాణంలో సురక్షితంగా ఉండాలంటే రోడ్ల నిర్మాణము నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. అధికారుల నిర్లక్ష్యము ఆర్టీసీ సిబ్బంది నిర్లక్ష్యము తగ్గాలంటే గత పది సంవత్సరాల లో చేవెళ్ళ, వికారాబాద్ ప్రాంతానికి చెందిన ప్రజా ప్రతినిధులు చేసిన ద్రోహానికి ప్రభుత్వంలో భవిష్యత్తు లో జవాబుదారీతనాన్ని పెంచడానికి మిర్జాగూడ దుర్ఘటన కు న్యాయం చేయాలంటే రాష్ట్ర రవాణా మంత్రి రాజీనామా చేయాలని పలువురు డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలైనా కూడా కనీస సౌకర్యాలు రోడ్ల విషయంలో ప్రభుత్వాన్ని సమ్మెల ద్వారా నిరసనల ద్వారా మేలుకొల్పాల్సిన దుస్థితి ఏర్పడిం దంటే ప్రస్తుత పాలకులు ఎంత నిర్లక్ష్యంగా ప్రజా సంక్షేమము పట్ల చిత్తశుద్ధి లేదని అర్థమవుతుందన్నారు. రోడ్డు ప్రమాద విషయంలో కఠినమైన నిబంధనలు విధించి ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించే విధంగా,విలువైన ప్రాణాలని కాపాడే విధంగా వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేయాలని డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రమాదంలో దాదాపు 21 మంది ప్రాణాలు కోల్పోయారని ఒక డాక్టర్‌గా చెప్తున్నాను, ఒక ప్రాణాన్ని కాపాడడానికి మనం శ్రామిస్తామన్నారు. విలువైన ప్రాణాలు ఏలాంటి రోగం లేని వాళ్ళు, రోడ్ల పైన ఏదో చిన్న పని కోసం బయటికి వెళ్తూ స్కూటర్ పైన, ఆటోలో, బస్సులో మరి విద్యార్థులు స్కూల్‌కి వెళ్తూ, కాలేజీకి వెళ్తూ మరి రోజే రోడ్ల పైన వెలుతూ దాదాపు సంవత్సర కాలంలో తెలంగాణలోనే 6,000 మంది చనిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 20,వేల ప్రమాదాలు జరిగాయని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 79 సంవత్సరాలు గడుస్తున్నా నేపథ్యంలో నేడు రోజు రోడ్ల కోసం విద్యార్థులు, ఉద్యమించాల్సి వస్తుందంటే, పాలకుల పనితీరుకు అద్దం పడుతోందని అన్నారు. విద్యావంతులు ఉపాధ్యాయులు, న్యాయవాదులు, తదితరులు విద్యావంతులు అందరూ ఆలోచించాలని రోడ్ల పై అందరు రాకపోకలు సాగిస్తారాని నేడు ప్రయాణం ప్రమాదకరంగా మారిందని అన్నారు. ప్రమాదానికి గురైతే ఆసుపత్రుల్లో సరైనా సౌకర్యాలు కూడ లేవని అన్నారు. రోడ్లు భాగుపడే వరకు రాజకీయాలకు అంతీతంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించిన డిసివో సాయిలత





**వికారాబాద్, నవంబర్ 6 (నినాదం ):** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల శివారెడ్డి పేట, అనంతగిరిపల్లి, వికారాబాద్ లో 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ ను గురువారం డి సి వో సాయి లత ముఖ్య అతిథిగా హాజరై ముందుగా బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలను వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డి సి వో సాయి లత మాట్లాడుతూ నేడు శుభదినమని అన్నారు. వికారాబాద్ లో మూడవసారి జోనల్ మీట్ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. విద్యార్థులకు చదువుతోపాటుగా ఆట పాటలు కూడా అవసరమని ఆటల వలన శారీరిక దారుఢ్యమే కాకుండా శారీరక,మానసిక ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. క్రీడాకారుడు ఎప్పుడు స్పోర్ట్స్ మెన్ స్ఫూర్తితో ఆడాలని,గెలవాలని గట్టి సంకల్పం, పట్టుదలతో, బలమైన ఆకాంక్షతో పట్టు సడలకుండా మానసిక స్థైర్యంతో ఆత్మవిశ్వాసంతో ఆడినట్లయితే విజయం సాధిస్తారాని అన్నారు. క్రీడాకారులలో అసూయ ద్వేషం లాంటి వాటికి తావివ్వకుండా ఉన్నతమైన స్వభావంతో స్నేహ స్వభావంతో గెలవాలనే పట్టుదలతో ఆడాలని సూచించారు. క్రీడాకారులలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో రాణించిన సచిన్ టెండూల్కర్ ధ్యాన్ చంద్ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని ఆడాలన్నారు. జోనల్ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొనే క్రీడాకారులుగా తయారుచేసిన పి ఇ టి, పి డి లకు ఆమె అభినంధించారు. క్రీడలలో ఏవిధంగానైతే నైపుణ్యాన్ని ప్రదర్శించినట్లు గా విద్యలో కూడా అద్భుతంగా చదివి రాణించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలలో నిలవాలని బలంగా అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రమాదేవి మాట్లాడుతూ ఈ పాఠశాలలో ఇప్పటివరకు మూడుసార్లు జోనల్ మీట్ నిర్వహించామన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక పాఠశాలనే ఛాంపియన్ గా నిలిచిందని అన్నారు. ఆటలతో పాటుగా విద్యారంగంలో కూడా ప్రతి సంవత్సరం రాణిస్తూ ముందంజలో ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయుల, వ్యాయామ ఉపాధ్యాయులు, భగవంతుడు ఆశీస్సులు విద్యార్థులపై ఉంటాయని ఆకాంక్షించారు. క్రీడాకారులు ఆటలతో పాటుగా విద్యారంగంలో కూడా రాణించి ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలన్నారు. తల్లి దండ్రుల పేరు, పాఠశాల, ఉపాధ్యాయుల ఖ్యాతిని చాటలని కీర్తి ప్రతిష్టలను నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి పేట పాఠశాల విద్యార్థులు స్వాగతం నృత్యం చేసి గౌరవ అతిథులందరికీ స్వాగతం పలికారు. సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల నుండి వచ్చిన విద్యార్థినులు కోలాటం ఆటను ఎంతో అద్భుతంగా ప్రదర్శించి ఈ కార్యక్రమానికి ఎంతో ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమం ముగింపులో అతిథులకు శాలువా మొక్కల కుండీలతో సన్మాన కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ రమాదేవి చేతుల మీదుగా డిసిఓ సాయి లత కు, డాక్టర్ నిఖిల్, డాక్టర్ మురళిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానాచార్యులు, అశోక్, రాందాస్, దేవేందర్, అంజయ్య, శ్రీరామ్, శ్రీనివాస్, థామస్ రెడ్డి, నాగేశ్వరరావు, కుర్షిద్, ఉషా కిరణ్, సునీత, పీడీలు కృష్ణారెడ్డి,చందర్, సత్యనారాయణ, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ . జె జె ప్రవీణ్ కుమార్, సుదర్శన్ నరసింహారావు, ఆఫీస్ సూపర్డెంట్ సింగయ్య, పి ఈ టి భాను, భాగ్య, ఆయా పాఠశాలల పీఈటీలు, ఎస్కార్ట్ టీచర్స్, పాఠశాల టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాఠశాల మెడికల్ షాప్ వెంకటేశం, శోభ, తదితరులు పాల్గొన్నారు.



### మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో..

## బీసీల మౌన దీక్ష




**జవహర్ నగర్, నవంబర్ 6 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గురువారం జేఎంసి బీసీ జేఏసీ నేతలు మౌన దీక్ష నిర్వహించారు. ఈ మౌన దీక్షకు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ కుల సంఘాల నేతలు హాజరవ్వగా ముఖ్యఅతిథిగా బీసీ కుల సంఘాల చైర్మన్ కుందారం గణేష్ చారి , జెఎంసి మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, మేకల అయ్యప్ప, వివిధ కుల సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కుల సంఘ నేతలు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ బీసీ బిల్లును సాధించేందుకు కృషి చేయాలని తెలంగాణలో ఉండే పార్లమెంటు సభ్యులందరూ కేంద్రంతో కొట్లాడి బీసీ బిల్లును సాధించాలని, ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని లేని ఎడల వారి ఇండ్ల ముందు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లు సాధించడం తెలంగాణ బీసీల హక్కు అది సాధించేవరకు విశ్రమించేది లేదని తెలిపారు. తెలంగాణలోని పార్టీలు పార్టీలకతీతంగా బీసీ రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వాలని ఈ అంశంలో రాజకీయ నేతలు రాజకీయం చేయొద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు శ్రీకాంత్ యాదవ్, రాజు గౌడ్, శ్రీరాములు, సోమాచారి, వెంకటాచారి, పాక దేవేందర్, రేగోటి సురేష్, నరసింహ, కాసోజు దియాకరాచారి, మహేష్, కేకె చారి, రాజు యాదవ్, బీసీ సంఘాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జీడిమెట్ల సీఐ సామాజిక సేవ అభినందనీయం

### సీఐని ఘనంగా సన్మానించిన పర్యావరణ ప్రేమికుడు రవీందర్ ముదిరాజ్



**కుత్బుల్లాపూర్, నవంబర్ 6 (నినాదం):** ఉద్యోగ, వృత్తి ధర్మాన్ని నిక్కచ్చిగా నిర్వహిస్తూ మాధవసేవయే మాధవసేవగా నమ్ముతూ సామాజిక దృక్పథంతో ముందుకు సాగుతున్న జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ సేవలు అభినందనీయమని పర్యావరణ పరిరక్షణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ తెలిపారు. అత్యవసర పరిస్థితులలో రోగులకు సకాలంలో అవసరమైన రక్తం అందక వాళ్ల విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని స్థానిక సిఐ మల్లేశం ఒకేసారి 400 మందితో రక్తదానం చేయించడం బహుశా తెలుగు రాష్ట్రలలో పోలీస్ స్టేషన్ చరిత్రలో ఇది మొట్టమొదటిసారి అని రవీందర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఇలాంటి ఎన్నో సామాజిక, సంక్షేమ కార్యక్రమాలు సిఐ మల్లేశం చేపట్టారని అందులో భాగంగా తను ఒక పేద కుటుంబంలో పుట్టి అతను ఎంతో కష్టపడి చదివడానికి కారణం వాళ్ళ తల్లిదండ్రులు, గురువులు వాళ్లకి ఎప్పుడూ రుణపడి ఉంటానని ఈ సందర్భంగా తను తెలియజేశారు. పలు రకాల సమస్యలతో జీడిమెట్ల పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు సి ఐ మల్లేశం అతని పోలీస్ స్టేషన్ ఆవరణలో వచ్చిన వారితో ప్రేమగా మాట్లాడడం, సమస్యలను సానుకూలంగా పరిష్కరించడం అతని ప్రత్యేకతగా అభివర్ణించారు. ఒకవేళ తల్లి పిల్లలు వస్తే పిల్లలు ఆడుకోవడానికి ప్రత్యేక గదిని ఏర్పాటు చేయడం, ఇరువర్గాలు ఘర్షణ పడకుండా చూసుకునే విధానం, బాధితుల సమస్యలను, చాకచక్యంగా పరిష్కరించుటకు ప్రత్యేక విధానాలను అవలంబిస్తూ వ్యవహరించడం తన ప్రత్యేకతగా అభివర్ణించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులను ప్రోత్సహించడం, అత్యుత్తమ మార్కులను సాధిస్తున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించుటకు నగదు రూపంలో ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్నారు. పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన బికునూర్ మండలం విద్యార్థులను విమానంలో బెంగుళూర్ మహానగరానికి తీసుకెళ్లి విద్యాలయాలు, చరిత్ర గల ప్రాంతాలను చూపించడం సీఐ సామాజిక సేవా దృక్పథానికి నిదర్శనం అని కొనియాడారు. పాఠశాలలో నాణ్యత లేని ప్లాస్టిక్ వాడకుండా, పర్యావరణ, కాపాడే విధముగా చెత్త ను రోడ్లపై వేయకుండా చూడాలని, ఈతను నేర్చుకునే విద్యలో ఒకసాధనగా పిల్లలకను ప్రోత్సహించాలని సిఐ మల్లేషమును కోలా రవీందర్ ముదిరాజ్ కోరారు. ఈ విషయాలపై సిఐ మల్లేష్ స్పందిస్తూ, సామాజిక సేవలు మరింత బాధ్యతగా వ్యవహరిస్తానని పర్యావరణ పరిరక్షణలో తన వంతు సహకారం అందిస్తానని విద్యార్థులు ఈతను ఒక సాధనంగా నేర్చుకునేలా ప్రోత్సహిస్తానని భరోసా ఇచ్చారు. సామాజిక సేవా కార్యక్రమాలు, చేసిన మల్లేశంకు కోల రవీందర్ ముదిరాజ్ శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేసి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎం రాజు, కనకాచారి, బాలరాజు పాల్గొన్నారు.

## వసతిగృహాల నిర్వహణ పటిష్టంగా చేపట్టాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస్



**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 6 (నినాదం) :** వసతి గృహాల నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని రంగారెడ్డి జిల్లా అదన కలెక్టర్ శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. గురువారం విక్టోరియా మెమోరియల్ హెూం నందు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, సంక్షేమ అధికారులు, గురుకులాల ఆర్సిఓలు, డిసిఓలు, విద్యా శాఖల అధికారులతో కలిసి ఫుడ్ సేఫ్టీ, విద్యా విధానం బోధనలు, న్యూట్రిషన్, సానిటేషన్, ఎడ్యుకేషన్, హెల్త్ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలలోని వసతి గృహాలలో హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్, తదితర అంశాలపై అన్ని వసతి గృహాలను తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విద్య, ఆరోగ్యం, సానిటేషన్, న్యూట్రిషన్ల పై ప్రత్యేక దృష్టి పెట్టి పిల్లలకు నాణ్యమైన విద్య బోధనలు ఆహారం వసతి, తరగతి గదుల నిర్వహణ నూతన విద్యావిధానం ద్వారా సాంకేతిక బోధనల ద్వారా ప్రతి సబ్జెక్టుకు అనుగుణంగా చర్యలు తీసుకొని ముందుకు సాగుతుందని, జిల్లాలోని అన్ని వసతి గృహాల నిర్వహణ ప్రతి ఒక్కరి బాధ్యతగా పని చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి యొక్క హెల్త్ ప్రొఫైల్ కార్డును రూపొందించి వారి యొక్క ఆరోగ్యం పై, ఆర్ బి ఎస్ కె బృందాల ద్వారా షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వసతి గృహాలలో నాణ్యమైన కూరగాయలను, ఆహార పదార్థాలను మాత్రమే వినియోగించాలని, రాత్రి వేళలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, పరిసరాలు, డైనింగ్ హాల్, టాయిలెట్స్, స్టడీ రూమ్స్, కిచెన్ షెడ్, పరిసరాలలో నిత్యం సానిటేషన్ నిర్వహించాలని, ప్రత్యేక అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, వారి పరిధిలో ఉన్న అన్ని వసతి గృహాలను నిత్యం తనిఖీ చేయాలని సూచించారు. వసతి గృహాల నిర్వహణలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సీ వెల్ఫేర్ అధికారి రామరావు, ఎస్టీ వెల్ఫేర్ అధికారి రామేశ్వరి దేవి, బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు, సంబంధిత ఆర్సీఓలు, సంబంధిత గురుకులాల ప్రిన్సిపల్స్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ నారాయణ విద్యార్థుల క్రీడా విజృంభణ

**అల్వాల్, నవంబర్ 6( నినాదం):** చదువుతో పాటు ఆటలు కూడా ముఖ్యమని ఆటలు ఆడటం వల్ల పిల్లలు మానసికంగా దృఢంగా అవ్వడానికి దోహదపడతాయి. దానిలో భాగంగా సికిందరాబాద్ జోన్లో అల్వాల్ నారాయణ పాఠశాల విద్యార్థులు తమ క్రీడా ప్రతిభ తో వివిధ క్రీడలలో మొదటి మరియు ద్వితీయ స్థానం లో నిలిచారు. ఈ కార్యక్రమానికి ఎ.జి.యం. పురుషోత్తం రెడ్డి, ప్రధానోపాధ్యా యులు ఉమ,జోనల్ ఈ చాంప్స్ కోఆర్డినేటర్ దీప్తి,ఈ కిడ్స్ కోఆర్డినేటర్ అంబిక,హైస్కూల్ కోఆర్డినేటర్ కిరణ్ , వి.పి శ్రీలక్ష్మి, అకాడమిక్ డీన్ శైలజ , ఎ.ఓ.మల్లి ఖార్జున్ ,పి.ఇ.టి వంశీ కృష్ణ పాల్గొన్నారు.



## బాధితుడిని పరామర్శించిన చిఫ్‌విప్ మహేందర్ రెడ్డి

**వికారాబాద్, నవంబర్ 6(నినాదం ):** తాండూరు మండలం చంద్రవంచ వద్ద జరిగిన ఆటో ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన జగదీష్ వికారాబాద్ ఇషా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం తెలంగాణ శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పరామర్శించారు. జగదీష్ ఆరోగ్య పరిస్థితిని తండ్రి నరసింహులు, తల్లి యశోద, సోదరుడు ప్రశాంతను అడిగి తెలుసుకొన్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి వైద్యులకు సూచించారు. అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని ఆసుపత్రి వర్గాలను ఆదేశించారు. ఆయనతో పాటు వికారాబాద్ సీనియర్ నాయకుడు రత్నారెడ్డి ,వెంకట్రెడ్డి , పన్నాల సాయిరెడ్డి, అశోక్, శేఖర్ తదితరులు ఉన్నారు.



## ఘనంగా ఆర్య కేఫ్ ప్రారంభోత్సవం





**అల్వాల్, నవంబర్ 6 (నినాదం):** విశిష్ట అతిథులుగా హాజరైన ఎంపీలు ఈటల రాజేందర్, డీకే అరుణ, లక్ష్మణ్ (రాజ్యసభ) లు నూతనంగా ప్రారంభమైన ఆర్య కేఫ్ ప్రారంభోత్స కార్యక్రమంలో పాల్గొన్నారు.అల్వాల్ జీవి రెడ్డి కాలనీ రైతు బజార్ ఎదురుగా ఆర్య కేఫ్ నిర్వాహకులు శైలేందర్ రెడ్డి కీర్తి రెడ్డి, నరసింహారెడ్డిలతో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు .వారు మాట్లాడుతూ శుభ్రత తో కూడిన నాణ్యమైన ఆహార పదార్థాలను కస్టమర్ సంతృప్తిపై ప్రాధాన్యత కొనసాగించాలని తెలియపరిచారు. వినియోగదారుల అభిరుచి మేరకు నడుచుకోవాలని ఆర్గనైజర్స్ కు తెలిపారు . నిర్వాహకుల కుటుంబ సభ్యులు, మాణిక్య రెడ్డి, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులను గెలిపించండి

హుజురాబాద్‌కు
పూర్వ వైభవం తీసుకుని వస్తా
పేద ప్రజల పక్షాన పోరాడే బిడ్డ ఈటల
మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్
బిజెపిలో చేరిన వివిధ పార్టీల నాయకులు



**జమ్మికుంట, నవంబర్ 6 (నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్లను, ఎంపీటీసీలను, ఎంపీపీ లను గెలిపించి ఇస్తే హుజురాబాద్ పూర్వ వైభవాన్ని తీసుకొని వస్తానని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలో ఈటల సమక్షంలో పలువురు నాయకులు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం వల్ల అనేక ప్రాంతాలు కొట్టుకొని పోయినప్పటికీ హుజురాబాద్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఫలితంగా ప్రజలందరూ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉన్నారని పేర్కొన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో మూడు తరాల వారితో తనకు అనుబంధం ఉందని, 25 ఏళ్లలో ఎంపీ ఎమ్మెల్యే స్థానిక సంస్థల ఎన్నికలు ఏదైనా గెలుపు మాదే ఉండేదని పేర్కొన్నారు. 2021 లో కేసీఆర్ అనేక చిల్లర ప్రయత్నాలు చేసి ఇబ్బందులకు గురి చేసినప్పటికీ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలుపొందాలని పేర్కొన్నారు. మల్కాజ్గిరి ప్రాంతంలో ఉన్న ప్రజలు పేదలకు ప్రజలకు సేవ చేసే ఇలాంటి లీడర్ ను పోగొట్టుకోకూడదనే ఉద్దేశంతో అత్యధిక మెజార్టీతో తనను గెలిపించుకోవడం జరిగిందని పేర్కొన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఎన్ని సబ్ స్టేషన్ ఉన్నాయో నేను ఎమ్మెల్యే అయిన తర్వాత అన్ని సబ్ స్టేషన్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ హయాంలో హైడ్రా పేరుతో పేదల గుడిసెలు కూలగొడుతుంటే కన్నెరాజేసింది ఆపింది ఎవరో గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎట్ల కొట్లాడాము అదే తరహాలో హైదరాబాదులో ఉన్న సమస్యలపై కొట్లాడే బిడ్డ ఈటల రాజేందర్ అన్నారు. డబ్బులు ఖర్చు పెట్టి డ్రామాలు ఆడే వారిని గెలిపిస్తే మళ్లీ ఇబ్బందులు పడతారని, కమలాపూర్ నియోజకవర్గంలోని ప్రజలకు ఏ కష్టం ఉన్న తన దృష్టికి తీసుకుని వస్తే హైదరాబాదులో ఏ పని ఉన్నప్పటికీ తాను చేసి పెడతానని హామీ ఇచ్చారు. హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఒక్కసారి కూడా గెలిచినటువంటి దాఖలు లేవని, హుజురాబాద్ కు పాత పేరు ప్రతిష్ట రావాలంటే అది ప్రజల చేతిలోనే ఉందని పేర్కొన్నారు . గ్రామాల వారిగా మండలాల వారిగా కమిటీలు వేసుకుని స్థానిక సంస్థల ఎన్నికల కోసం సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. తన హయాములో అన్ని వర్గాల ప్రజలకు రావలసిన సంక్షేమ పథకాలు అందాయని తాను ఉన్నప్పుడు వచ్చిన దళిత బంధు ఇప్పుడు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. డబ్బుల రాజ్యం మద్యం రాజ్యం పోవాలంటే ధర్మానికి ఓటు వేయాలని ప్రజల నాలుక లాగా ఉండే నాయకున్ని గెలిపించుకోవాలని కోరారు.



## నారా భువనేశ్వరికి అంతర్జాతీయ అవార్డులు

హర్షం వ్యక్తం చేసిన
కరీంనగర్ పార్లమెంటరీ తెలుగుదేశం నాయకులు

**కరీంనగర్, నవంబర్ 6(నినాదం):** లండన్‌లోని మే ఫెయిర్ హాల్‌లో నిర్వహించిన విశిష్ట అవార్డుల సమారోహంలో ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి రెండు అంతర్జాతీయ స్థాయి అవార్డులు అందుకున్నారు. దీనిలో ఒకటి ప్రజా సేవ, సామాజిక బాధ్యత, సమాజంపై చూపిన సానుకూల ప్రభావానికి గుర్తింపుగా, భువనేశ్వరి ఇన్నిట్యూట్ అఫ్ డైరెక్టర్స్ ఐఓడి సంస్థ తరఫున డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డుప్రదానంచేయబడింది. అదేవిధంగా రెండవది హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ తరఫున భువనమ్మ ఎక్స్‌లెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్ విభాగంలో ప్రతిష్ఠాత్మక గోల్డెన్ పీకాక్ అవార్డును కూడా స్వీకరించారు. ఈ అవార్డులు భువనమ్మ దూరదృష్టి, నైతిక విలువలతో నడిచే నాయకత్వం, సమాజ అభ్యున్నతికి చేసిన నిరంతర కృషికి అంతర్జాతీయ స్థాయిలో లభించిన గౌరవప్రదమైన గుర్తింపు, ఈ సందర్భంగా నారా భువనేశ్వరమ్మ , నారా చంద్రబాబు నాయుడు నారా లోకేశ్ కి తెలుగు దేశం పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం తరపున శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం నాయకులు, ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



## నిబంధనలకు విరుద్ధంగా డస్ట్ తరలింపు

టిప్పర్ సీజ్ చేసిన ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి

**వేములవాడ, నవంబర్ 06(నినాదం):** నిబంధనలకు విరుద్ధంగా, నిర్లక్ష్యంగా డస్ట్ తరలిస్తున్న టిప్పర్ వాహనాన్ని సీజ్ చేసినట్లు వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు. వేములవాడ పట్టణ పరిధిలోని తిప్పాపూర్ బస్టాండ్ లో గురువారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా నిబంధనలకు విరుద్ధంగా విరుద్ధంగా,నిర్లక్ష్యంగా టిప్పర్ లో డస్ట్ తరలిస్తు ఇతర వాహనాలకు, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి స్టేషన్ కి తరలించడం జరిగిందని ఏఎస్పీ తెలిపారు. ఏంవీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భారీ వాహనాల్లో డస్ట్, గ్రావెల్, కంకర తరలించే సందర్భాల్లో ప్రజలపై పడకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని లేని యెడల చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.





## ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపిక

**కరీంనగర్, నవంబర్ 6(నినాదం):** హాకీకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదని ఈ క్రీడ ద్వారా దేశాల మధ్య సత్సంబంధాలను పెంపొందించుకోవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పాఠశాల చెందినటువంటి విద్యార్థులు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మన దేశంలో ఆవిర్భవించిన ఈ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా చాలామంది అభిమానులు ఉన్నారని చెప్పారు. ఈ క్రీడకు యువత చాలా ఆకర్షితులవుతున్నారని చెప్పారు. క్రీడల యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో వార్షిక ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు వివిధ రంగాలలో అన్ని వనరులను కల్పించి పోటీలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లాలోని హుజరాబాద్‌లోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల మైదానంలో నిర్వహించినటువంటి ఎస్జీఎఫ్ జోనల్ స్థాయి హాకీ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ఎంపిక కావడం విశేషమని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనరని హర్షం వ్యక్తం చేశారు ఎంపికైన వారిలో ఉన్నారని హర్షం వ్యక్తం చేస్తూ, ఎంపికైన వారందరికీ పుష్పగుచ్చాలను అందజేసి రాష్ట్రస్థాయిలోనూ అసమాన ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న మర్రి పొలాలను పరిశీలించిన కాంగ్రెస్ నేత పాతకాల అనిల్

నష్టపోయిన రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**జమ్మికుంట, నవంబర్ 6 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవాపూర్ గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న వరి పంటను స్థానిక వ్యవసాయ అధికారితో కలిసి పరిశీలించిన కాంగ్రెస్ నేత పాతకాల అనిల్. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ, అకాల వర్షంతో రైతులకు అపార నష్టం జరిగిందని పంట నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. అధికారులు పంట నష్టం సర్వే చేసి నివేదిక ప్రభుత్వానికి అందిస్తారని రైతు సంక్షేమం కోరేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. కష్టపడు పండించిన పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షంతో పంట దెబ్బతిన్నదని తన కళ్ళముందే తాను పండించిన పంట నేలపాలు కావడంతో రైతులు గుండెలు పగిలేలా ఏడుస్తున్నారని వారికి అండగా ప్రభుత్వం ఉంటుందని కచ్చితంగా వారిని ఆదుకుంటుందని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అనిల్ పేర్కొన్నారు.

## కర్ణాటకలో అడుగుపెట్టిన అయ్యప్ప స్వాముల మహా పాదయాత్ర



**కరీంనగర్, నవంబర్ 6(నినాదం):** కరీంనగర్ నుండి శబరిమల వైపు ప్రస్థానం చేసిన మహా పాదయాత్ర బృందం గురువారం రోజున కర్ణాటక రాష్ట్రంలో అడుగు పెట్టింది. గురుస్వామి గడప నాగరాజు ఆధ్వర్యంలో అక్టోబర్ 12న ప్రారంభమైన ఈ పాదయాత్రలో సుమారు 120 మంది అయ్యప్ప స్వాములు పాల్గొంటున్నారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను దాటుకున్న స్వాములు, కర్ణాటక సరిహద్దు చేరుకుని భూదేవి అమ్మవారికి కుంకుమార్చన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శబరిమల దిశగా పాదయాత్రను కొనసాగించారు.

## వేసవికాలంలో నిరంతర విద్యుత్ సరఫరా

జిల్లా విద్యుత్ అధికారి
బి. సుదర్శనం



**కోరుట్ల, నవంబర్ 6 (నినాదం):** వేసవికాలంలో వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలనే సంకల్పంతో నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు జగిత్యాల జిల్లా విద్యుత్ అధికారి బి. సుదర్శనం అన్నారు. కోరుట్ల పట్టణంలోని కల్లూర్ రోడ్ లో ఉన్న 33/11కేవీ సబ్ స్టేషన్ లో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా నూతన 8ఎంవీఏ సామర్థ్యం గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను జిల్లా విద్యుత్ అధికారి బి. సుదర్శనం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఇ సుదర్శనం మాట్లాడుతూ ఇందుకు గాను ఏర్పాట్లు కొరకు విద్యుత్ శాఖ సుమారు రూపాయలు 95 లక్షలు వెచ్చించించిందని తెలిపారు. దీంతో రాబోయే వేసవికాలంలో నిరంతర విద్యుత్ సరఫరా చేయడంతో అంతరాయాలు లేని విద్యుత్ అందించడం సులభతరం అవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డివిజన్ ఇంజనీర్ మధుసూదన్, జగిత్యాల టెక్నికల్ డివిజనల్ ఇంజనీర్ గంగారాం, ఎంఆర్ టీ డివిజన్ ఇంజనీర్ గోపికృష్ణ, కోరుట్ల ఏడీఇ బిప్పరాతి రఘుపతి, ఏఇ సల్వాజి శ్యామ్ సిబ్బంది పాల్గొన్నారు.


## డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని రద్దు చేయాలి


బీసీ జేఏసీ ప్రజాసంఘాల
నాయకులు డిమాండ్
హుజురాబాద్
మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేత



**జమ్మికుంట, నవంబర్ 6, (నినాదం):** హుజురాబాద్ వద్ద వేస్ట్ బేస్డ్ డంపింగ్ యార్డ్ నిర్మాణంకొరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వము టెండర్ నోటీసు జారీ చేయగా ఇట్టి డంపింగ్ యార్డ్ నిర్మాణం వలన హుజూరాబాద్ పరిసర ప్రాంతాలలో వాతావరణ కాలుష్యం ఏర్పడి ఇక్కడి ప్రజలు, జీవరాసులు తీవ్ర అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉన్నందున ఈ డంపింగ్ యార్డ్ నిర్మాణము రద్దు చేయాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ,బీసీ ఆజాది ఫెడరేషన్, ప్రజాసంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న మాట్లాడుతూ.. ఇక్కడి పరిసర ప్రాంతాల ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకో వలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉన్నదని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ ఇబ్బంది కలిగించే ఇటువంటి వేస్ట్ బేస్డ్ డంపింగ్ యార్డ్ నిర్మాణం రద్దు కొరకు మున్సిపల్ కమిషనర్ హుజురాబాద్ అడ్మినిస్ట్రేషన్ మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వం కు తగు సిఫారసు చేసి ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్మాణము జరుగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ ప్రజాసంఘాల నాయకులు ఆకుల సదానందం, కొలిపాక శంకర్, బీసీ అజాది ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, బీసీ ఆజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుక మారి శ్రీనివాస్, తాటిపాముల కనకయ్య, రామ్ సారయ్య, మహమ్మద్ ఖలీద్ హుస్సేన్, గౌరీశెట్టి సాంబయ్య, దొంత హరికిషన్, వేల్పుల రత్నం, పెద్దపేట రమేష్, మండల వీరస్వామి, భారత ప్రభాకర్, దాసరి మల్లేశం, గోస్కుల మధుకర్, గరవేణ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి





మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు
వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి

**వేములవాడ, నవంబర్ 06(నినాదం):** ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని వేములవాడ అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి అన్నారు. వేములవాడ పట్టణ పరిధిలో హెవీ వెకిల్స్ అసోసియేషన్ సభ్యులతో గురువారం సమావేశం నిర్వహించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన నియమలపై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, కండిషన్ లో లేని వాహనాలు నడపటం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలామంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. ముఖ్యంగా ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, ఓవర్ లోడ్, రాంగ్ రూట్లో ప్రయాణించడం, కండిషన్ లో లేనటువంటి వాహనాలు నడపటం లాంటి తప్పిదాలతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు దూర ప్రయాణం చేసే సందర్భాల్లో సరైన విశ్రాంతి తీసుకోవాలని దీని వల్ల ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు . ప్రతి డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం డ్రైవర్లతో రోడ్డు భద్రత నియమాలను పాటించాలనే ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్.ఐ లు రామ్మోహన్, రాజు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

హుజూరాబాద్ ఎస్సై యూనస్ అలీ

**జమ్మికుంట నవంబర్ 6 (నినాదం):** పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా 'ఉచితం' లేదా 'ఉత్తమ ఆఫర్లు' వెనుక దాగి ఉన్న మోసాన్ని గుర్తించాలని హుజురాబాద్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (ఎస్సై) యూనస్ అలీ సూచించారు. గురువారం ఉదయం పట్టణంలోని హైస్కూల్ మైదానంలో వాకర్స్‌తో నిర్వహించిన సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్సై యూనస్ అలీ మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు ప్రతిరోజూ కొత్త మార్గాల్లో మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులు ప్రజల భద్రతకు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ వ్యక్తిగత అప్రమత్తత చాలా అవసరమని తెలిపారు. లాటరీ లేదా పెద్ద మొత్తంలో డబ్బు గెలుచుకున్నారని చెప్పే నకిలీ ఆఫర్లను నమ్మవద్దని, ఇలాంటి వాటి వెనుక వ్యక్తిగత సమాచారం లేదా డబ్బు కాజేసే ఉద్దేశమే ఉంటుందన్నారు. "మేము సీబీఐ లేదా పోలీసులము మాట్లాడుతున్నాం" అని చెప్పే కాల్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పోలీసుల డీపీ పెట్టుకుని వచ్చే కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. మీ కుమారుడు నేరం చేశాడు, డబ్బు పంపిస్తే కేసు మాఫీ చేస్తాం" అని పోలీసుల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్‌ను అస్సలు నమ్మవద్దని, ప్రభుత్వ సంస్థలు ఎప్పుడూ ఇలా డబ్బు డిమాండ్ చేయమని గుర్తుంచుకోవాలన్నారు. సైబర్ నేరాలను నివారించడానికి పాటించాల్సిన కీలక సూచనలను ఎస్సై యూనస్ అలీ వివరించారు. అపరిచితులు లేదా అనుమానాస్పద కాల్స్ , సందేశాలకు మీ బ్యాంకు వివరాలు, వ్యక్తిగత వివరాలు తెలియజేయవద్దన్నారు. ఫోన్‌లో ఓటీపీ, అలాగే ఓఎల్ఎక్స్, పేటీఎం, ఫోన్ పే, గూగుల్ పే, ఈ-కేవైసీ అప్‌డేట్ వివరాలు అడిగితే ఎట్టిపరిస్థితుల్లోనూ చెప్పకూడదన్నారు.




## క్రీడలతో మానసిక శారీరక ప్రశాంతత

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి...
యువతకు క్రీడా సామాగ్రి అందించిన దేవస్థానం చైర్మన్

**జమ్మికుంట, నవంబర్ 6 (నినాదం):** క్రీడలతో మానసిక శారీరక ప్రశాంతత లభిస్తుందని గ్రామీణ ప్రాంత యువకులు క్రీడల్లో రాణించాలని క్రీడలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఇల్లంతకుంట దేవస్థానం చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఇంగిలే రామారావు అన్నారు. గురువారం ఇల్లంతకుంట మండలంలోని శ్రీరాముల పల్లి గ్రామంలో స్పోర్ట్స్ ఆడుకునే గ్రామ యువకులకు వాలీబాల్, నెట్ ను వారికి అందించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ గ్రామీణ యువత అన్ని రంగాలలో ముందు ఉండాలని క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని వారికి తెలిపారు. తల్లిదండ్రులకు ఊరికి మంచి పేరు తీసుకురావాలని వారికి సూచించారు. ముఖ్యంగా ఈ రోజుల్లో విద్యార్థులు మైదానంలో ఆటలను ఆడకుండా కేవలం సెల్ఫోన్ లో మాత్రమే ఆటలు ఆడుతున్నారని ఇది మంచి పరిణామం కాదని ఇంటర్నెట్ కు దూరంగా శారీరక క్రీడలకు దగ్గరగా ఆటలు ఆడుకుంటే ఆరోగ్యానికి మంచిది అని ఆయన తెలిపారు. చాలామంది యువతీ యువకులు అవసరం ఉన్న అవసరం లేకున్నా సెల్ఫోన్ ఎక్కువగా ఉపయోగిస్తున్నారని దీనివల్ల కంటి సమస్యలు ఏర్పడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం గ్రామ యువకులు రాకేష్, వరుణ్, నాగరాజు,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ సిబ్బంది పనితీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవు

**ప్రభుత్వ పథకాల అమలుతో పాటు ఆన్లైన్‌లో అప్డేట్ చేయాలి**

**విద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 6 (నినాదం):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారాప్రభుత్వ పాఠశాలలకు అందిస్తున్న అన్ని పథకాలు అమలు చేసి విద్యార్థులకు వందశాతం లబ్ధించేకుర్చే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యా శాఖ అధికారులు, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి, వైద్య శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న మౌలిక వసతులను యుడైస్ ఆన్లైన్ డేటాతో సమీక్ష నిర్వహించారు.మౌలిక సదుపాయాల్లో భాగంగ ఎన్ని పాఠశాలల్లో ఇంటర్నెట్ సౌకర్యం లేదు, విద్యుత్ కనెక్షన్ లేని స్కూల్స్, మరుగుదొడ్లు లేనివి ఎన్ని, ప్రహరీ గోడ లేనివి ఎన్ని, కిచెన్ షెడ్ లేని పాఠశాలలు ఎన్ని అనే వివరాలను పోర్టల్ వివరాలతో సరిచూసుకుని సమీక్ష నిర్వహించారు.చాలా పాఠశాలల్లో సదుపాయాలు ఉన్నప్పటికినీ యుడైస్ పోర్టల్ లో నమోదు చేయని కారణంగా రాష్ట్రంలో వనపర్తి జిల్లా వెనకబడి ఉన్నట్లు చూపిస్తుందని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యా శాఖలో సిబ్బంది చాలా అలసత్వం ప్రదర్శిస్తున్నారని పనితీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇంటర్నెట్ లేని ప్రభుత్వ పాఠశాలల్లో వెంటనే ఇంటర్నెట్ సౌకర్యం ఏర్పాటు చేసి ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించారు. కొంతమంది విద్యార్థులకు ఇంకా ఆధార్ కార్డు పొందలేదని, ఆధార్ కార్డు లేని విద్యార్థుల డేటా పాఠశాల, మండలం వారిగా ఇవ్వాలని, వారికి త్వరలోనే ఆధార్ కార్డు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి పోషణ్ స్కీమ్ ను జిల్లాలో వందశాతం అమలు చేసి అన్ని మౌలిక వసతులు సమకూర్చుకోవాలని సూచించారు. మరుగుదొడ్లు, ప్రహరీ, కిచెన్ షెడ్ లు, కిచెన్ గార్డెన్ లు ఎక్కడెక్కడ లేవో వివరాలు ఇస్తే గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.ఒక పాఠశాల నుండి టి.సి పొందిన విద్యార్థి తిరిగి ఏ పాఠశాల, కళాశాలలో చేరారో ఆన్లైన్ డ్రాప్ బాక్స్ డేటాలో నమోదు చేయాలని, వనపర్తి జిల్లాలో 5157 మంది విద్యార్థుల డేటా నమోదు చేయబడలేదన్నారు. వెంటనే డేటా నమోదు చేయాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనం అందించే అన్ని ప్రభుత్వ పాఠశాలలు తప్పనిసరిగా ఎల్.పి.జి సిలిండర్లు వాడాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ నిధుల నుండి ఎల్. పి.జి సిలిండర్లు ఇప్పించడం జరుగుతుందని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై అధికారిని ఆదేశించారు.సిలీండర్ తీసుకున్నాక కట్టెలపై వంట చేస్తే మాత్రం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ ద్వారా పాఠశాలల్లో వండిన వంటకాల నాణ్యత ప్రమాణాలు నిబంధనల ప్రకారం చెక్ చేసి రిపోర్టు ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు, వంట మనుషులను వైద్య పరీక్షలు నిర్వహించి రిపోర్టు అప్లోడ్ చేసి వనపర్తి జిల్లాకు అన్ని ప్రమాణాల్లో మంచి పేరు తీసుకురావాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, జిల్లా విద్యా అధికారి అబ్దుల్ ఘని, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య, డీఆర్డీఓ పిడి ఉమా దేవి, జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ డైరెక్టర్ కవిత, జిసిడిఓ శుభలక్ష్మి, యం.ఈ.ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన భద్రతలో ఈవీఎంల గోదాము

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 6 (నినాదం)** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు.గురువారం ఆర్డీవో కార్యాలయం వెనక ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును నెలవారీ తనిఖీల్లో భాగంగా ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి పరిశీలించారు.ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా గోదాం వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఈరోజు నెలవారి తనిఖీలు చేసినట్లు వివరించారు. తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

# క్రీడల్లో గెలుపోటములు సహజం

## రెండింటిని సమానంగా తీసుకోవాలి

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**పాఠశాల స్థాయి దాటిన తర్వాత కూడా క్రీడలను కొనసాగించాలి**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వెల్లడి**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 6 (నినాదం):** క్రీడల్లో గెలుపోటములు సహజమని, రెండింటిని సమానంగా తీసుకోవాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు.గురువారం వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలం బుద్దారం గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 11వ జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన, జాతీయ పతాక



ఆవిష్కరణ చేసి ఆటల పోటీలను ప్రారంభించారు. వీరితో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ లోకనాథ్ రెడ్డి, అచ్యుత రామారావు తదితరులు పాల్గొన్నారు.అనంతరం ముఖ్య అతిథులు రిబ్బన్ కట్ చేసి తెలకపల్లి, వెల్దండ పాఠశాలల జట్ల మధ్య కబడ్డీ మ్యాచ్ తో ఆటల పోటీలను ప్రారంభించారు.రెండు రోజులపాటు జరగనున్న ఈ ఆటల పోటీల్లో వనపర్తి జిల్లా నుంచి గోపాల్ పేట, పెద్దమందడి, కొత్తకోట, నాగర్ కర్నూల్ జిల్లా నుంచి కొల్లాపూర్, తెలకపల్లి, వెల్దండ, మన్ననూరు పాఠశాలల జట్లు పాల్గొన్నాయి. జోనల్ స్థాయిలో గెలిచిన జెట్లు రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపిక కానున్నాయి.అంతకు ముందు కార్యక్రమంలో చిన్నారెడ్డి ప్రసంగిస్తూ వనపర్తి కేవలం వనాలపర్తి మాత్రమే కాదని.. ఇది ఆటలపర్తి కూడా అని అన్నారు. ప్రస్తుతం అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మీరు కూడా ఆత్మవిశ్వాసంతో చదువుతోపాటు క్రీడల్లో కూడా అత్యున్నతంగా రాణించాలని తెలిపారు.ఇటీవల భారత మహిళల జట్టు క్రికెట్ ఆటలో ప్రపంచకప్ ను కైవసం చేసుకున్న విషయాన్ని విద్యార్థినులకు గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని, నూతన స్పోర్ట్స్ పాలసీని తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా మంచి క్రీడాకారుడని, ఆయనకు ఫుట్బాల్ ఆటపై ఎంతో ఆసక్తి ఉందని, ఖాళీ సమయం దొరికినప్పుడల్లా ఫుట్బాల్ ఆడేందుకు ఇష్టపడతారని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో అమ్మాయిలు క్రికెట్, ఫుట్బాల్ ఆటల్లో రాణించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.దేశంలో క్రికెట్లో నిర్వహిస్తున్న లీగ్ మ్యాచ్ల ద్వారా ఎంతోమంది ప్రతిభ కనబరిచిన వారు జాతీయ,అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతున్నారని, అదే మాదిరిగా ఫుట్బాల్‌లో సైతం రాష్ట్రాల మధ్య లీగ్ మ్యాచ్లు నిర్వహించాలని అన్నారు.వందేమాతర గీతాన్ని రచించి150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా శుక్రవారం ఉదయం 10



గంటలకు అందరూ వందేమాతర గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటాలని గుర్తు చేశారు.గోపాల్ పేట ప్రభుత్వ బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల తనకు బిడ్డలాంటిదని, ఈ పాఠశాల ఏర్పాటు కోసం తాను ఎంతో కృషి చేసినట్లు గుర్తు చేశారు. ఈ పాఠశాలకు మరో ఎకరా స్థలాన్ని కేటాయించేందుకు ప్రతిపాదించినట్లు, దాన్ని పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం చొరవ తీసుకొని కేటాయించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.వీటన్నిటితో పాటు విద్యార్థులు ఆరోగ్యంపై కూడా దృష్టి సారించాలని, సరేనా ఆహారం తీసుకోవడంతో పాటు, యోగ సాధన చేయాలని సూచించారు.అదే విధంగా సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినప్పటికీ పుట్టిన నేలను మర్చిపోవద్దని విద్యార్థులకు కోరారు.

కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల్లో ఓటమిని ఒక పాఠంగా తీసుకుని మళ్లీ సాధన చేసి విజయాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. ఓటమి అనేది ముగింపు కాదని విద్యార్థినులకు సూచించారు. క్రీడల్నీ పాఠశాల స్థాయిలో మాత్రమే కాకుండా భవిష్యత్తులో కూడా ఆటలను కొనసాగించాలని కోరారు. అలా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం బాగుంటుందని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా వైద్య విద్యలో సీటు సంపాదించిన విద్యార్థిని హిమబిందు, కబడ్డీలో జాతీయస్థాయిలో శిక్షణ పొందుతున్న విద్యార్థిని నందినిని ముఖ్య అతిథులు శాలువాతో సన్మానించారు. అనంతరం స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి హాజరై ఆటల పోటీలను ప్రారంభించిన ముఖ్య అతిథులను పాఠశాల సిబ్బంది సత్కరించారు.

### చేపల మార్కెట్ ను వినియోగంలోకి తేవాలి

గోపాల్ పేట మండల కేంద్రంలో నిర్మించిన చేపల మార్కెట్ ను వినియోగంలోకి తేవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులను ఆదేశించారు. గోపాల్ పేటలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న చేపల మార్కెట్ ను కలెక్టర్ పరిశీలించారు. దీని వినియోగంలోకి తీసుకురావడానికి వెంటనే బోర్ ద్వారా నీటి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మత్స్యకార సంఘం తరపున సభ్యులు కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు.

### స్థల పరిశీలన చేసిన కలెక్టర్

మండల పరిధిలోని పొల్కెపహాడ్ గ్రామ పరిధిలో వ్యవసాయ విశ్వవిద్యాలయం కోసం ప్రతిపాదించిన స్థలాన్ని కలెక్టర్ గురువారం సందర్శించి పరిశీలించారు. ప్రతిపాదిత స్థలానికి సంబంధించిన మ్యాప్ ను పరిశీలన చేశారు. యూనివర్సిటీ ఏర్పాటు చేసేందుకు సంబంధిత ప్రదేశంలో కనెక్టివిటీ, సౌకర్యాల గురించి ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో డివైస్ సుధీర్ రెడ్డి, డిసిఒ ప్రమోద, జిల్లా మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, తాహసిల్దార్ తిలక్ రెడ్డి, ఎంపీడీవో అయిషా తదితరులు పాల్గొన్నారు

# అఖండ-2పై ఆసక్తికర పోస్ట్

**మూవీలో శంకర్ మహదేవ్, కైలాశ్ ఖేర్ పాటలు**



తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి అఖండ 2. బాలకృష్ణ , బోయపాటి శీను కాంబోలో వస్తోన్న ఈ సీక్వెల్ ప్రాజెక్ట్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుందని తెలిసిందే. మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన అఖండ 2 టీజర్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా నిలుస్తోంది. అఖండ ఫస్ట్ పార్ట్‌లో మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ బీజీఎం ఏ రేంజ్‌లో సినిమాకు హైలెట్‌గా నిలిచిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇక సీక్వెల్ ప్రాజెక్ట్‌లో అంతకుమించిన స్కోర్ గూస్ బంప్స్ తెప్పించేలా ఉండబోతుందని ఇప్పటివరకు వచ్చిన రషెస్ చెబుతున్నాయి. కాగా మూవీ అండ్ మ్యూజిక్ లవర్స్‌కు థ్రిల్ అందించే అదిరిపోయే వార్త ఒకటి ఇప్పుడు ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లెజెండరీ సింగర్స్‌లో టాప్‌లో ఉంటారు శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్. ఈ ఇద్దరు సింగర్స్ పాటలు దేశమంతా ఎక్కడో ఒకచోట మార్మోగుతుంటాయని తెలిసిందే. అఖండ 2 కోసం ఈ ఇద్దరు కలిసి పనిచేయబోతున్నారన్న వార్త హైప్ పెంచేస్తుంది. నవంబర్ 7న అఖండ 2 ఫస్ట్ సింగిల్ ప్రోమోను ప్రకటించనున్నారని తెలిసిందే. నవంబర్ 9న ఫుల్ ట్రాక్‌ను లాంచ్ చేయనున్నారు. ఈ పాటను శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్ పాడినట్టు థమన్ ప్రకటించడంతో ఓ వైపు పాటతోపాటు మరో సినిమాపై కూడా అంచనాలు పెరిగిపోతున్నాయి. ఇక ఈ ఇద్దరి వాయిస్‌తో థియేటర్లలో స్పీకర్లు బద్దలు ఖాయమైపోయినట్టేనని అంటున్నారు సినీ జనాలు.




# తెలుగులోకి కుంభమేళా మోనాలిసా ఎంట్రీ

సోషల్ మీడియా వచ్చాక చాలామంది ఫేమస్ అవుతున్నారు. తమ టాలెంట్‌తో ముందుకు సాగుతున్నారు. . మహాకుంభమేళాలో దేవుడిని దర్శించుకొని రాకుండా కొంతమంది యూట్యూబర్స్ ఒక పూసలు అమ్మే అమ్మాయిని వీడియోలు తీసి సోషల్ మీడియా సెన్సేషన్ గా మార్చారు. ఆమె మోనాలిసా. కలువ రేకుల్లాంటి కళ్లు.. హీరోయిన్ ను మించిన అందం అంటూ మోనాలసాను ఆకాశానికి ఎత్తారు. ఇక ఆ వీడియోలు వైరల్ గా మారి మోనాలిసా సెలబ్రిటీగా మారడమే కాకుండా హీరోయిన్ గా కూడా ఛాన్స్ దక్కించుకుంది.ఇప్పటికే బాలీవుడ్ డైరెక్టర్ ఆమెను హీరోయిన్ గా చేస్తానని మాట ఇచ్చి తప్పిన విషయం తెల్సిందే. ఆ సినిమా మొదలు కాకముందే ఆగిపోయింది. ఇక ఇప్పుడు మోనాలిసా టాలీవుడ్ కు ఎంట్రీ కూడా ఎంట్రీ ఇచ్చింది. ఇటీవలే ఆమె నటిస్తున్న తొలి తెలుగు సినిమా పూజా కార్యక్రమాలతో మొదలయ్యింది.

# ఎస్ఎస్ఎంబి 29పై వీడిన ఉత్కంఠ

**15న గ్రాండ్ ఈవెంట్ నిర్వహిస్తున్న రాజమౌళి**


NINADAM CINEMA




ఇప్పుడు అంతటా మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కిస్తున్న'ఎస్ఎస్ఎంబి 29' గురించే చర్చ. ఈ నెలలో సినిమాకు సంబంధించి పెద్ద అప్డేట్ ఇస్తా అని రాజమౌళి ప్రకటించిన నేపథ్యంలో కొన్ని రోజులుగా నెట్టింట ఈ సినిమా పై చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే సినిమా టైటిల్ వదులుతార లేక మహేష్ బాబు లుక్ రివీల్ చేస్తారా అని అభిమానులు ఆతురతగా ఎదురు చూస్తున్నారు. అయితే దీని కోసం రాజమౌళి పెద్ద ఈవెంట్ ప్లాన్ చేసారు. ఈ విషయాన్నీ అయన తనయుడు కార్తికేయ అధికారికంగా ప్రకటించారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ నెల 15న ఈవెంట్ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ వీడియోను పోస్టు చేశారు. అలాగే ఈ సినిమా ఈవెంట్ ను 'జియో హాట్‌స్టార్' ఓటీటీ లో స్ట్రీమింగ్ కానుందంటూ వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో తన ట్వీట్‌కు ఓటీటీ సంస్థ ఖాతాను కార్తికేయ ట్యాగ్ చేయడంతో దీనిపై క్లారిటీ వచ్చింది. జియోహాట్ స్టార్ ఈ వీడియోను పోస్టు చేస్తూ ఇండియాలో 'ఎస్ఎస్ఎంబి 29' ఈవెంట్ తమ ఓటీటీలోనే స్ట్రీమింగ్ అవుతుందని తెలిపింది.

# ముదిరిన మంగళసూత్రం వివాదం

**గాయని చిన్మయిపై అసభ్య ట్రోల్స్**



ప్రముఖ సినీ గాయని చిన్మయి శ్రీపాద మరోసారి సోషల్ మీడియాలో ట్రోలింగ్ బారిన పడింది. సోషల్ మీడియాలో కొందరు వ్యక్తులు తనను, తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని ఆమె హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ దృష్టికి తీసుకెళ్లింది. చిన్మయి చేసిన ఫిర్యాదు ప్రకారం సోషల్ మీడియాలో కొంతమంది వ్యక్తులు చాటింగ్ ద్వారా తనను ఉద్దేశిస్తూ రాయడానికి వీలు లేని అసభ్య పదాలతో వేధిస్తున్నారు. తాను సాధారణంగా ట్రోలింగ్‌ను పట్టించుకోనప్పటికీ, ఈసారి ట్రోలర్స్ తన పిల్లలను కూడా ట్రోలింగ్‌లోకి లాగి, వారు చనిపోవాలని కోరుకుంటున్నట్లు వ్యాఖ్యానించడంతో తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ముఖ్యంగా, 'మంగళసూత్రం' ధరించడం గురించి తన భర్త, నటుడు రాహుల్ రవీంద్రన్ ఇటీవల చేసిన కామెంట్స్‌పై ఒక యువకుడు అసభ్యంగా ట్రోల్ చేయడాన్ని చిన్మయి పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే చిన్మయి ఫిర్యాదుపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ తక్షణమే స్పందించారు. ఈ విషయంపై వెంటనే స్పందించాలంటూ సైబర్ క్రైమ్ పోలీసులతో పాటు హైదారాబాద్ పోలీసులను ఆదేశించాడు. సింగర్ చిన్మయి భర్త, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ ప్రస్తుతం తన తాజా చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు.



# దుల్కర్ కాంత ట్రైలర్ విడుదల

మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ , దగ్గుబాటి రానా మల్టీస్టారర్‌గా వస్తున్న చిత్రం 'కాంత'. ఈ సినిమాకు తమిళ దర్శకుడు సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుంది. సముద్రఖని కీలక పాత్రలో నటిస్తున్నాడు. స్పిరిట్ మీడియా, వేఫేరర్ ఫిల్మ్స్ పతాకాలపై రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 1950 మద్రాస్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం నవంబరు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. 'ఊదిపడేయ డానికి నేను మట్టిని కాదు.. పర్వతాన్ని..' అంటూ దుల్కర్ చెప్పే డైలాగులు ఆకట్టుకుంటున్నాయి.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787